www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 325 మంగళవారం, ఆగష్టు 05, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
98663 30400






## లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా
# హైదరాబాద్

- హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు
- 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ
- లిల్లీ ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

హైదరాబాద్,ఆగస్ట్4: లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్‌కు గుర్తింపు లభించిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది అన్నారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సిఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందిస్తామని, హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు, అత్యధిక వ్యాక్సిను మిగతా2లో...



## ఉత్కంఠ భరిత పోరులో
# భారత్ విజయం
## - సిరాజ్ ఆఖరి వేళ మెరుపులు

చెన్నై, ఆగష్టు 04: ఇంగ్లాండ్ పర్యటనను టీమిండియా అద్భుతంగా ముగిం చింది. ఊహించని ట్విస్ట్‌లతో నిండి, చివరి శ్వాస వరకు ఉత్కంఠగా సాగిన ఐదో టెస్టులో భారత్ 6 పరుగుల తేడాతో అద్భుత విజయాన్ని ఖాతాలో వేసుకుంది.ఓవర్‌నైట్ స్కోర్ 339/6తో ఐదో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్.. టీమిండియా బౌలర్ల ధాటికి చివరికి 367 పరుగులకే ఆలౌట్ అయింది. ప్రధానంగా మహ్మద్ సిరాజ్ (5 వికెట్లు - 104 పరుగులు) విజృంభణతో భారత విజయం సులభమైంది. ఆఖరి రోజు ఆట ప్రారంభించిన మిగతా2లో...


---

## కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్
# కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు

☛కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి ☛పార్టీ శ్రేణులకు కెసిఆర్ పిలుపు



గజ్వేల్,ఆగస్ట్4: కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచిం చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరా దన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచిం చారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న మిగతా2లో...



## జార్ఖండ్ మాజీ సీఎం
# శిబు సోరెన్ కన్నుమూత

జార్ఖండ్, ఆగష్టు 04: జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తండ్రి శిబు సోరెన్ కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 81 ఏండ్లు. శిబు సోరెన్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది జూన్‌లో అనారోగ్యంతో ఢిల్లీలోని గంగారాం ఆసుపత్రిలో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ ఇవాళ ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని శిబు సోరెన్ కుమారుడు హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా ప్రకటించారు.

## తెలంగాణకు మూడు రోజుల పాటు వర్ష సూచన



హైదరాబాద్,ఆగస్ట్4:అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో మూడు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరా బాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఏడవ తేదీ వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యే మిగతా2లో...




## కేవలం బిసిలకే 42శాతం
# రిజర్వేషన్లు

- 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం
- తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు

---




## బిఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

## కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో
# రూ.84వేల కోట్ల అప్పు

- తుమ్మిడిహట్టి నుంచిమేడిగడ్డకు మార్పు
- రాజకీయాలకు తావు లేకుండా విచారణ
- జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కేమార్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్4: కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత పాలకులు అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు తెచ్చారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. క్యాబినెట్ భేటీ- అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. మిగతా2లో...

## జమ్ము కశ్మీరుకు రాష్ట్ర హోదా
# పునరుద్ధరణ?
## - రాష్ట్రపతితో మోదీ-షా భేటీపై ఊహాగానాలు



న్యూఢిల్లీ, ఆగష్టు 04: ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంట వెంటనే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ కావడంతో జమ్ము కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించే విషయమై వీరు సమావేశం అయి ఉంటారంటూ సోషల్ మీడియాలో ఊహాగానాలు వెల్లువెత్తాయి. జమ్ము కశ్మీరుకు చెందిన బీజేపీ అధ్యక్షుడితోపాటు మరి కొందరు నాయకులతో అమిత్ షా విడిగా సమావేశం కావడంతో ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. ఆరేళ్ల క్రితం ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసి జమ్ము కశ్మీరును కేంద్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడగొట్టింది.ప్రధాని మోదీ మంగళవారం ఎన్‌డీఏ మిగతా2లో...

## 50శాతం రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేయకుండా అడ్డంకి

### బిజెపి తీరుపై మండిపడ్డ మహేశ్ గౌడ్



యాదాద్రి భువనగిరి,ఆగస్ట్4: రిజర్వేషన్లపై యాభై శాతం క్యాప్ ను ఎత్తేసేందుకు కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో బీసీ రిజర్వేషన్ల మిగతా2లో...

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల
# సాధనే లక్ష్యం

- ఇందిరాపార్క్ వద్ద
- ఎమ్మెల్సీ కవిత దీక్ష
- కోర్టు అనుమతి
- నిరాకరణతో విరమణ



మంగళవారం, ఆగష్టు 05, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఉత్కంఠ భరిత పోరులో భారత్ విజయం

(మొదటి పేజీ తరువాయి)

ఇంగ్లాండ్ జెమీ ఓవర్టన్ బౌండరీలతో రాణించాడు. అయితే సిరాజ్ వరుసగా జెమీ స్మిత్(2), ఓవర్టన్(9)లను ఔట్ చేసి భారత్‌కు ఊపునిచ్చాడు. తర్వాత ప్రసిధ్ కృష్ణ వేసిన స్టన్నింగ్ యార్కర్‌తో జోష్ టంగ్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు.మ్యాచ్ ఉత్కంఠత అత్యంత స్థాయికి చేరగా,గాయంతో ఉన్న క్రిస్ వోక్స్ చివరి ప్రయత్నంగా బ్యాటింగ్‌కు దిగాడు. అట్కిన్సన్‌తో కలిసి స్కోరు ముందుకు తీసుకెళ్లాడు. అయితే అట్కిన్సన్ భారీ షాట్ కొట్టగా ఆకాష్ దీప్ క్యాచ్ మిస్ చేయడం సిక్సర్‌గా మారింది. మళ్లీ అట్కిన్సన్ స్ట్రైక్‌లోకి రాగా, ప్రసిధ్ బౌలింగ్‌లో మరికొన్ని పరుగులు వచ్చా యి. సిరాజ్ మళ్లీ దూకుడు చూపించి అట్కిన్సన్‌ను క్లీన్‌బౌల్డ్ చేయడంతో మ్యాచ్‌కు ముగింపు పలికింది. ఈ గెలుపుతో ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమమయ్యింది. ఈ సిరీస్ మొత్తంగా టెస్ట్ చరిత్రలోనే అత్యంత రసవత్తరమైన సిరీస్‌గా నిలిచింది.ఇది నిజమైన టెస్ట్ క్రికెట్‌కు నిదర్శనం.

# తెలంగాణకు మూడు రోజుల పాటు వర్ష సూచన

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఉందని, ఉదయం పూట ఎండ, మేఘాలతో వాతావరణం ఉంటుందని పేర్కొంది. పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు ఉండొచ్చనిహెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం సూచించింది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు అన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని ఎల్లో హెచ్చరి కలు జారీ చేసింది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

## 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం

## తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు

హైదరాబాద్,ఆగస్ట్4: కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

# బిఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

మహబూబ్‌నగర్,ఆగస్ట్4: భారత్ రాష్ట్ర సమితి పార్టీకి పెద్ద షాక్‌గా మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు డా. గువ్వల బాలరాజు రాజీనామా చేశారు. సోమవారం తన పదవులు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు- ప్రకటించారు. ఈ నిర్ణయం సులభం కాదని, ముఖ్యంగా ఐక్యత అవసరమైన ఈ సమయంలో బాధతో తీసుకున్న నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. మన నాయకత్వంలో నేర్చుకున్నాను, ఎదిగాను, సేవ చేసాను. పార్టీ ద్వారా లభించిన గుర్తింపు, గౌరవాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని గువ్వల తెలిపారు. అలాగే, నా మిషన్ మాత్రం కొనసాగుతుంది - చివరి వరుసలో ఉన్న వ్యక్తిని నిలబెట్టడం నా లక్ష్యం అని స్పష్టం చేశారు. గువ్వల బలరాజు తన రాజీనామా వెనుక ఎటు- వంటి నిందలు లేవని, కేవలం గౌరవం , కృతజ్ఞతతోనే పార్టీకి వీడ్కోలు చెబుతున్నానని చెప్పారు. 'ఇది బాధతో కూడిన రాజీనామా - కానీ పార్టీ పట్ల నా గౌరవం మారదఅని తుది వాక్యంలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఈనెల 9న గువ్వల బాలరాజు బీజేపీలో చేరనున్నారు.

# 50శాతం రిజర్వేషన్ల పరిమిత ఎత్తివేయకుండా అడ్డంకి

(మొదటి పేజీ తరువాయి)

అంశంపై మాట్లాడిన ఆయన.. బీజేపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించామని.. కానీ కేంద్రం ప్రభుత్వం అడ్డుపడుతోందని అన్నారు. బీసీల పట్ల బీజేపీ పార్టీ కి ప్రేమ లేదన్నారు మహేష్ కుమార్ గౌడ్. మొదటి నుంచి బీసీ రిజర్వేషన్ల పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాహాటంగానే వ్యతిరేకిస్తూన్నారని అన్నారు. ఎస్ సి, ఎస్ టి, బీసీ మైనార్టీల పట్ల ఎందుకు మీకు వివక్ష..? అని కిషన్ రెడ్డి ని సూటిగా ప్రశ్నిస్తున్నట్లు- చెప్పారు. ముస్లింలను సాకుగా చూపించి బీసీ బిల్లును అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ లో బీజేపీ ప్రభుత్వం ఉందని.. ఇక్కడ మెలిక పెడుతున్నవళ్లు అక్కడ ఎలా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని ఆరవతేదీన జంతర్ మంతర్ వద్ద ముఖ్యమంత్రితో సహా అందరూ ధర్నా చేస్తున్నట్లు- తెలిపారు. ఢిల్లీలో చేపట్టనున్న ధర్నా గురించి మాట్లాడిన పీసీసీ చీఫ్.. బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధన-కై- పన్నెండు వందల మంది నాయకులు -ట్రైన్ ద్వారా ఢిల్లీ వెళుతున్నట్లు- తెలిపారు. వాకిటి శ్రీవారి , పొన్నం ప్రభాకర్, ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి చర్లపల్లి నుంచి నాయకుల తో ఆలేరు వరకు -ట్రైన్ లోజర్నీ చేసినట్లు- చెప్పారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు యావత్ దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా మారిందన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం



## ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష

## కోర్టు అనుమతి నిరాకరణతో విరమణ

హైదరాబాద్,ఆగస్ట్4:సమాజంలో సగభాగం బిసిలు ఉన్నారని, వాళ్లకు రాజకీయంగా సగ భాగం దక్కాలని ఎంఎల్‌సి కవిత తెలిపారు. తెలంగాణ జాగృతి ఇవాళ చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన కోసం ఎంఎల్‌సి కవిత ధర్నా చౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళులర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్ చెప్పినట్టుగా బిసిలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలని, ఆర్థిక అవకాశాలు రావాలన్నారు.

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

తయారవుతున్నాయని అన్నారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నా యని చెప్పారు. 200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యక లాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరా బాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు- చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ-కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన- అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో-టె-క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు- కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

# కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్.. కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు- చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. ఈ కమిటీ- ఆదివారం సమావేశమై.. చర్చించింది. ఈ కమిటీ- అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీ- లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది. ఇదిఆవుంటే కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

# కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు

(మొదటి పేజీ తరువాయి)

రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. మేడిగడ్డకు మార్చారని చెప్పారు. భారీగా తెచ్చిన అప్పులతో చేపట్టిన కాళేశ్వరం.. భారత రాష్ట్ర సమితి హయాంలోనే కూలిపోయిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తామని గతంలోనే హామీ ఇచ్చాం. అధికారంలోకి వచ్చాక జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ చేపట్టాం. రాజకీయ అంశాలు జోడించకుండా విచారణ జరపాలని కోరాం. 660 పేజీలతో నివేదికను కమిషన్ నీటిపారుదల శాఖకు ఇచ్చింది. నివేదికను ముగ్గురు అధికారుల కమిటీ- 25 పేజీలతో సంక్షిప్తం చేసింది. 2016లో మేడిగడ్డ ప్రాజెక్టు అగ్రిమెంట్ జరిగింది. 2019లో కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థా పన చేశారు. 2023లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపో యింది. బ్యారేజ్ కుంగుబాటు-పై ఎన్‌డీఎస్‌ఏ (నేషన ల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-) నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ నిర్మాణంలో ఎ÷-లానింగ్, డిజైన్‌లో లోపాలున్నాయని తేలింది. మేడిగడ్డతోపాటు- అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులోనూ ఇదే సమస్య ఉందని కమిటీ- వెల్లడించింది. మూడు బ్యారేజీల్లో నీటి నిల్వకు అవకాశం లేదని తెలిపింది. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయతీతో కూడింది కాదని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ- పేర్కొంది. అక్కడ తగినంత నీరు ఉందని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారు. 70శాతం నికర నీటి లభ్యత ఆధారంగా హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చినట్లు- కేంద్రం లేఖ రాసింది. కేంద్రం నిర్ణయాన్ని కాదని నీటి లభ్యత లేదని గత ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖ వెనుక దురుద్దేశాలు ఉన్నాయని అర్థం అవుతోంది. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీ- మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని చెప్పింది. ప్రాణహిత మీద బ్యారేజ్ కట్టొచ్చని సూచించింది. నిపుణుల కమిటీ- నివేదికను పక్కనపెట్టి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు. ప్రాజెక్టుపై అప్పటి క్యాబినెట్ భేటీ-లో చర్చించలేదు. సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు ఇచ్చారు. ప్రజాధనం కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు విలువలను రివైజ్ చేశారు. మేడిగడ్డ నిర్మాణంపై అప్పటి నీటిపారుదల మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోను క్యాబినెట్ సమావేశంలో పెట్టలేదు. ఇంతపెద్ద ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం అవసరం.. తప్పనిసరి కూడా. క్యాబినెట్ ఆమోదం లేకుండా ప్రాజెక్టు నిర్మాణం చేయకూడదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోలు 230, 231, నిర్మాణ అనుమతులు చట్ట వ్యతిరేకం. కాళేశ్వరం రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడని కమిటీ- పేర్కొంది'అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

- అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం
- లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం
- అసెంబ్లీలో చర్చకు పెడతామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన



/హైదరాబాద్,ఆగస్ట్4:కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ మంత్రు లతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు- కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదం లో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు-కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ ఛైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలి పోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరో పించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నా యని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రా యాలు తీసుకుంటామని సీఎం తెలిపారు.

# జమ్ము కశ్మీరుకు రాష్ట్ర హెూదా పునరుద్ధరణ?

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలతో కీలక సమావేశం నిర్వహించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆగస్టు 5న ఆర్టికల్ 370 రద్దు వార్షికోత్సవం జరగడానికి ముందు జరుగుతున్న ఈ వరుస సమావేశాల కారణంగా ఊహాగానాలకు ఆస్కారం ఏర్పడింది. ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్ముతో సమావేశమ య్యారు. ఈ భేటీ వివరాలు వెల్లడి కాకపోవడం గమనార్హం. రాష్ట్రపతితో మోదీ భేటీ ముగిసిన కొన్ని గంటల్లోనే హెూం మంత్రి అమిత్ షా కూడా రాష్ట్రపతితో భేటీ అయ్యారు.

## తమ్మేళ్ల సమ్మయ్య గౌడ్ మృతి కల్లు గీత కార్మిక సంఘానికి తీరని లోటు

**అంత క్రియల్లో పాల్గొని నివాళులు అర్పించిన జిల్లా కమిటీ**



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 (పీపుల్స్ న్యూస్):**తాడ్వాయిమండలంలోనికాటాపూర్ గ్రామానికి చెందిన తమ్మేళ్ల సమ్మయ్య గౌడ్ అకాల మరణం జిల్లా కల్లుగీత కార్మిక సంఘానికితీరని లోటని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనువాస్ గౌడ్అన్నారు. సోమవారం అయన పార్దవా దేహంపైనపూలమాల వేసి నివాళులు అర్పించారు . ఈసందర్బంగా నర్సయ్య గౌడ్ రవిగౌడ్ శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూఒక పక్కన నవ తెలంగాణ రిపోర్టార్ గా పని చేస్తూ కల్లు గీత కార్మిక సంఘం జిల్లాఉపాధ్యక్షులు గా పనిచేస్తుఎక్కడ మీటింగ్ ఉన్నా కచ్చితంగా గీత కార్మికుల ను తీసుకొని వచ్చేవాడని అన్నారు. ఆయన కుటుంబం కు సంఘం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యనారాయణ గౌడ్.పులి రవిగౌడ్ గడ్డం శ్రీధర్ గౌడ్. మునిగాల ఉదయ్ గౌడ్ గండు రాజు గౌడ్. గండు రాంబాబు గౌడ్ గండు సదయ్య గౌడ్.పాలకుర్తి రవి గౌడ్. రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తాడ్వాయి మండలం నవతెలంగాణ రిపోర్టర్ తమ్మళ్ళ సమ్మయ్య మృతి దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన

**బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి**



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 (పీపుల్స్ న్యూస్):**తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన నవతెలంగాణ రిపోర్టర్ తమ్మళ్ళ సమ్మయ్య బ్రెయిన్ స్ట్రోక్ తో నిన్న రాత్రి పరమాదించారు. ఈ విషయం తెలియగానే వారి స్వగృహనికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య, సీనియర్ నాయకులు దిడ్డి మోహన్ రావు, నుశెట్టి రమేష్, ఇంద్రారపు లాలయ్య, కోడూరి నరేష్, మేడిశెట్టి మల్లయ్య, రామిల్ల లాలయ్య, సాయి శ్రీ లక్ష్మీ నరసయ్య, దానక నర్సింగరావు, మేడిశెట్టి నరసింహయ్య, మైపతి లక్ష్మన్, సమ్మి రెడ్డి, శివరాజ్, గడ్డం అరుణ, ఇరూప విజయ,తదితరులు పాల్గొన్నారు..

## నవ తెలంగాణ రిపోర్టర్ సమ్మయ్య మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 (పీపుల్స్ న్యూస్):**తాడ్వాయి మండల నవతెలంగాణ రిపోర్టర్ సమ్మయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క నిబద్ధత కలిగిన రిపోర్టర్ సమ్మయ్య మృతికి నా ప్రగాఢ సంతాపం తెలుపుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పత్రిక రంగానికి వన్నె తెచ్చేలా నిత్యం పని చేస్తూ సమ్మయ్య అకాల మరణం చెందడం బాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ సమ్మయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ సమ్మయ్య కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 (పీపుల్స్ న్యూస్ ):**స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని తాగేడు మైదానం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు స్టేజి ఏర్పాట్లు, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ సూచించారు. జాతీయ




పతాకావిష్కరణ సమయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.పబ్లిక్ అడ్రస్ సిస్టం పనితీరును ముందస్తుగా పరిశీలించాలని, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు స్టాల్ లు ఏర్పాటు చేయాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసే ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వ సిబ్బందికి అవసరమైన త్రాగునీటి సౌకర్యం, ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అలాగే ప్రభుత్వ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బంది అందరితో కలిసి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, , కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఘనంగా శ్రావణ సోమవారం పూజలు





## ఆలయంలో భక్తుల కోలాహలం స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ

**ములుగు జిల్లా (గణపురం) ప్రతినిధి ఆగస్టు 04 ( పీపుల్స్ న్యూస్):** శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణ సోమవారం సందర్భంగా స్వామివారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద మహిళలు దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం రెండవ సోమవారం సందర్భంగా ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.

# కల్లు గీత అమరుల యాధిలో హక్కులకై పోరాడుదాం



**కల్లు గీత కార్మికుల సమస్య ల పైన నిర్లక్ష్యం చేస్తే మొకు ముస్తాధులతో ఉధ్యమిస్తాం**

**జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్**

**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 ( పీపుల్స్ న్యూస్):** వెంకటాపూర్(రామప్ప) మండల కేంద్రంలో కల్లు గీత కార్మికుల భారీ బైక్ ర్యాలీ ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాధిలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాల ల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో బైక్ ర్యాలీలో భాగంగా వెంకటాపూర్ మండల కేంద్రంలో కలుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో అమరులను యాద్ చేసుకుందాం హక్కులకై పోరాడుదాం అనే కల్లుగీత పోరు కేక తో కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని గ్రామపంచాయతీ కార్యాలయం నుండి తాళ్లపాడు బస్టాండ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ తీయడం జరిగింది. బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని వెంకటాపురం గౌడ సంఘం అధ్యక్షులు కోటగిరి సురేందర్ గౌడ్ జండా ఊపి ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ మాట్లాడుతూ ఈనెల 2 నుండి 18 వరకు కల్లుగీతా అ మరులను గుర్తు చేసుకుంటూ ఆగస్టు 18 న సర్వాయి పాపన్న జయంతి నిర్వహిస్తామన్నారు కల్లుగీత అమరుల స్ఫూర్తితోనే కల్లుగీత కార్మిక సమస్యలు పరిష్కారం అవుతున్నాయాని అన్నారు. వారి స్ఫూర్తితోనే భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇచ్చిన హామీల అమలు చేయకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని రవి గౌడ్ అన్నారు. కనీసం ప్రభుత్వం రెండు సంవత్సర కాలంలో సమీక్ష కూడా పెట్టకపోవడం దుర్మార్గమ చర్య అన్నారు. వృత్తి పింఛన్ తక్షణమే సైట్ ఓపెన్ చేయాలని అందరికీ బైకులు ఇవ్వాలని తాడి చెట్ల పెంపకానికి 10 ఎకరాల భూమి ఇవ్వాలని మెడికల్ బోర్డు విధానం సులభధరం చేయాలని గీతకార్మికుల సమస్యలపరిష్కారం పై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేశాలు తాడికారప్షన్ చెక్కులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పులి రమేష్ గౌడ్ మండల అధ్యక్షులు గునిగంటి శోభన్ గౌడ్ దొమ్మటి రాజసమ్మయ్య గౌడ్ మండ వెంకన్న గౌడ్ శ్రీకాంత్ గౌడ్ వెంకట మల్లయ్య గౌడ్ మునిగాల రాజ మొగిలి గౌడ్ తడుక బిక్షపతి గౌడ్. గాజర్ల సతీష్ దేశిని రాజు. మునిగాల వెంకటేష్ గౌడ్. మునిగాల శివ. తడుక ఐలయ్య మండ బిక్షపతి.సాంబయ్య. గుర్రం రజిని కాంత్ తో పాటు 30 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

# గిరిజన మెగా జాబ్ మేళాను విజయవంతం చేయండి

**సేవలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు, గుగులోత్ సంతోష్ నాయక్**

**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 ( పీపుల్స్ న్యూస్):**సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ,ప్రాజెక్టు అధికారి ఏటూరునాగారం వారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా పరిది లో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగములో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు తేది: 06-08-2025 బుధవారం రోజున ఉదయం. 10.00 గంటలకు గిరిజన భవన్, ఏటూరునాగారం నందు మెగా జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము) నిర్వహించడం



జరుగుతుంది. విద్యార్హత 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పి.జి, ఐ టి ఐ , డిప్లొమా ,బి. ఫార్మసి, ఎం. ఫార్మసి, డి. ఫార్మసి, ANM, GNM, యం బి ఏ, యం సి ఏ మరియు బి టెక్ చదివి ఉండవలెను. కావున ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు తమ యొక్క బయోడేటా మరియు విద్యార్హత జిరాక్స్ ప్రతులతో తేది: 06-08-2025 బుధవారం రోజున ఉదయం. 10.00 గంటలకు గిరిజన భవన్, ఏటూరునాగారం నందు జరుగు మెగా జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము) నందు హాజరు కావలసినదిగా సేవలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపినారు.

# ఫార్మసి సిబ్బంది మెడిసిన్ ఎక్స్పైరీ డేట్ ను ఎప్పటికప్పుడు చెక్ చేయాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి









**మేడ్చల్ , ఆగస్టు 4, (పీపుల్స్ న్యూస్ ) :** ఫార్మసి సిబ్బంది ఎప్పటికప్పుడు మెడిసిన్ ఎక్స్పైరీ డేట్ చెక్ చేస్తూ, ఆన్ లైన్ లోనే కాకుండా మ్యానువల్ గా రిజిష్టర్లను కూడా నిర్వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. సోమవారం ఘట్కేసర్ మండలంలోని ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టరు ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎఎన్ సి ఎన్ని కేసులు విస్ అవుతున్నాయని, పరీక్షలకు రానివారిని ఏవిధంగా గుర్తిస్తున్నారని గైనకాలజిస్టు డాక్టరును అడిగి తెలుసుకున్నారు. ఎఎన్ సి పరీక్షలకురాని వారిని గుర్తించి ఆశావర్కర్లు, ఎఎంసిల ద్వారా వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలని కలెక్టరు తెలిపారు. ప్రతి నెల ఎన్ని కేసులు సి సెక్షన్ అవుతున్నాయని, సి సెక్షన్ వరకు వెళ్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేలా పేషంట్లకు జాగ్రత్తలు, సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఇన్ పేషంట్లు గా ఉన్న చిన్నారులతో ఏమైంది ఇప్పుడు ఎలా ఉంది, ఎం చదువుతున్నారు , జ్వరం తగ్గిపోతుంది అని కలెక్టరు మాట్లాడారు. వంద మందిరోగులకు ఎక్స్పైరీ డేట్ చూసి జాగ్రత్తగా ఇచ్చి, అందులో ఒక్కరికి డేట్ చూడకుండా ఇస్తే వంద మందిరోగులకు చేసిన వైద్యం కనిపించకుండా పోతుందని, , అప్రమత్తంగా ఉంటూ పేషంట్లకు మందులు పంపిణీ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.




ఎస్సెన్షియల్ మెడిసిన్ ఇన్డెంట్ ను పరిశీలించి, మందులు ఎలా తెప్పిస్తున్నారని అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ల్యాబరేటరీని పరిశీలించిరోజుకు ఎన్ని పరీక్షలు చేస్తున్నారని,ఇక్కడ ఎన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ఇక్కడ లేని పరీక్షలు ఎక్కడ చేయిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎక్స్ రే విభాగాన్ని పరిశీలించి డిజిటల్ ఎక్స్ రే ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఫోటోగ్రఫి మిషిన్స్ ను పరిశీలించి 5 మిషిన్లు సరిపోతున్నాయా అని కలెక్టరు అడుగగా, సరిపోతున్నాయని మెడికల్ ఆఫీసర్ సమాధానమిచ్చారు. ఓపి పేషంట్ల నమోదు రిజిస్ట్రేషన్ హిస్టరీ అప్ డేట్ అవుతుందా అని కలెక్టర్ ఆరా తీసారు. కలెక్టర్ ఆసుపత్రి మొత్తం కలియ తిరిగి పరిశీలించి, అవసరమైన వైద్య పరికరాలకు, మరమ్మత్తులకు ఎస్టిమేషన్స్ వేసి తనకు పంపాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. రోగులకు అందిస్తున్న సేవలు, సిబ్బంది హాజరు పట్టిక ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించే ందుకు ప్రభుత్వం వైద్య శాఖను బలోపేతం చేస్తూ పటిష్ట కార్యచరణ ద్వారా ముందుకు పోతుందని దానికి అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉందని, జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలను పటిష్టంగా పర్యవేక్షిస్తున్నామన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన, మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ తహాసీల్దారు రజని, మెడికల్ ఆఫీసర్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి

**మేడ్చల్, ఆగస్టు 04, (పీపుల్స్ న్యూస్ ) :** ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అన్నారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి కలెక్టరు (91) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. అధికారులను ఆదేశించారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా





వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహీంద్రా విశ్వ విద్యాలయం నాల్గోవ వార్షిక కాన్వోకేషన్




## 950 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేత

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 04, (పీపుల్స్ న్యూస్ ) :** కరుణ, విమర్శనాత్మక ఆలోచన , నీతి యొక్క విలువలను నేటి ప్రపంచానికి వారసత్వంగా కాకుండా ఉజ్వలమైన భవిష్యత్ యొక్క వాస్తు శిల్పులుగా యజమాన్యాన్ని తీసుకోని విద్యార్థులను గ్రాడ్యుయేషన్ చేయాలని డాక్టర్ రెడ్డిస్ లాబోరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్, కో చైర్మన్ జీ.వి. ప్రసాద్ అన్నారు. నగరంలోని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి బహదూర్ పల్లిలో గల మహీంద్రా విశ్వ విద్యాలయం నాల్గోవ వార్షిక కాన్వోకేషన్ ఘనంగా నిర్వహించారు. బహదూర్ పల్లిలోని క్యాంపస్ లో జరిగిన ఈ వేడుకలకు డాక్టర్ రెడ్డిస్ లాబోరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్, కో చైర్మన్ జీ.వి. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మహీంద్రా విశ్వ విద్యాలయ ఛాన్సలర్ ఆనంద్



మహీంద్రా, బోర్డు ఆఫ్ మేనేజింగ్మెంట్ సభ్యులు మోహిత్ జోషిలు అధ్యక్షత వహించారు. అనంతరం 13 మంది పీహెచ్డి పండితులతో పాటు ఇంజనీరింగ్, మేనేమెంట్ లా, ఎడ్యుకేషన్ పాఠశాలల నుంచి 950 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రాడ్యుయేటింగ్ విద్యార్థులను అభినందించి పలు విషయాలను తెలియజేస్తూ మాట్లాడారు. నమ్మకం, చర్య యొక్క రూపాంతర శక్తిని హైలెట్ చేస్తూ గ్రాడ్యుయేట్లను వారి విలువల ద్వారా జీవించాలన్నారు. సుస్థిరత చేరిక న్యాయంతో పాతుకుపోయిన ప్రపంచాన్ని రూపొందించాలని ఆయన కోరారు. మహీంద్రా విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మెదురి మాట్లాడుతూ విద్య యొక్క భవిష్యత్తు దూరదృష్టి మనస్సులచే నిర్వహించబడుతుం దన్నారు. విద్యార్థులు కేవలం కేరీర్ కోసం సిద్ధం కావడం లేదని, ప్రపంచాన్ని ఆకృతి చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

కొత్త సహకార కార్యక్రమాలు, పరిశోధన, ఆవిష్కరణలను అభివృద్ధి చేయ డానికి మహీంద్రా విశ్వ విద్యాలయం యొక్క నిబద్ధతలో ముఖ్యమైన దశను సూచిస్తాయన్నారు. రాబోయే సంవత్సరంలో ఉన్నత విద్యలో ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు పొందిన ఆవిష్కరణలు నడపడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రొఫెసర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ వేడుకలలో కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్







**అడ్డగుట్ట, ఆగస్టు 04, (పీపుల్స్ న్యూస్ ) :** బోనాల పండుగను పురస్కరించుకొని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ సి కాలనీ, మరాఠబస్తీ, అడ్డగుట్ట సి, డి సెక్షన్, రైల్వే క్వార్టర్స్, కమ్యూనిటీ హాల్ ప్రాంతాల్లో ఆమె అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్కమధు, శ్రీనివాస్గౌడ్, దాసరి శ్రీనివాస్, అమర్, రమేష్, మహేందర్, మల్లేష్ పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న ఆలయాలకు భారీగా విరాళాలు అందజేత



**కుత్బుల్లాపూర్,ఆగస్ట్ 04, (పీపుల్స్ న్యూస్ ) :** దుండిగల్ మున్సిపల్ పరిధిలోని మల్లంపేట్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ తల్లి,పోచమ్మ తల్లి ఆలయాలకు భారీగా విరాళాలు అందజేశారు.సనాతన ధర్మంలో భాగంగా భావి తరాలకు మన సంస్కృతి సంప్రదాయాలు తెలియాలని,ఇలా గ్రామ దేవతల గుడి నిర్మాణాల కోసం తమ వంతుగా పెండ్లిమడుగుల శ్రీనివాస్ గౌడ్,శ్రీ అభయాంజనేయ ఆలయ చైర్మన్ (ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) 1.00000 రూపాయలు,అలాగే పెండ్లిమడుగుల రాఘవేందర్ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ ,అలాగే రాజు గౌడ్,సత్యనారాయణ గౌడ్ ల్,అశోక్ గౌడ్ లీఫ్ చైర్మన్,భార్గవ్ తేజ్ గౌడ్,శ్యామ్ గౌడ్,నరేష్ గౌడ్,నూతనంగా నిర్మిస్తున్న ఆలయాలకు రూ.3.00.000లు విరాళంగా అందజేశారు.

# తిరుమలపై అసత్యం ప్రచారం భూమనపై భానుప్రకాష్ రెడ్డి ఫైర్

**తిరుమల:** టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి స్పందించారు. తిరుమలలో ఏదో జరిగిపోతుందని భూమన కరుణాకర్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. (సోమవారం) తిరుమలలో భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తిరుమలలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల హెచ్చరికలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మూడంచెల భద్రతలో భాగంగా శ్రీవారి ఆలయం, భక్తులకు టీటీడీ భద్రత కల్పిస్తోందని ఉద్ఘాటించారు భానుప్రకాష్ రెడ్డి.భక్తుల భద్రత కోసమే మఠాలకు నోటీసులు ఇచ్చామని భానుప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. స్వామి వారికి నిత్య కైంకర్యాలు చేస్తున్న మఠాలు, పీఠాధిపతులంటే టీటీడీకి చాలా గౌరవం ఉందని ఉద్ఘాటించారు. మఠాల్లోనూ భక్తుల ఆధార్ వివరాలు తీసుకొని వసతులు కల్పించాలని నోటీసులు ఇచ్చామని గుర్తుచేశారు. తిరుమలలో భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించామని పేర్కొన్నారు. వివరాలు తీసుకోవాలంటే.. హిందూధర్మం, మఠాలపై దాడి అని భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడతారా..? అని ప్రశ్నించారు. తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చింది వైసీపీనేనని భానుప్రకాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాకినాడలో దారుణం

## భార్యభర్తలపై నాటు తుపాకీతో కాల్పులు

**కాకినాడ:** ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం పెదమల్లాపురంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. కొన్నేళ్లుగా సహజీవనం చేసిన మహిళ తిరిగి తన భర్త దగ్గరకు వెళ్లిపోవడంతో ఓ వ్యక్తి రెచ్చిపోయాడు. నాటు తుపాకీతో ఇద్దరిపై కాల్పులకు తెగపడ్డాడు. అసలేం జరిగిందంటే.పెదమల్లాపురానికి చెందిన ఓ మహిళ గతంలో నిందితుడితో సహజీవనం చేసింది. అయితే, ఇటీవల ఆమె మళ్లీ తన మొదటి భర్త వద్దకు వెళ్లిపోయింది. దీంతో నిందితుడు ఆమెపై ద్వేషం పెంచుకున్నాడు. ఈ క్రమంలో, శనివారం రాత్రి దుండగుడు వీరి ఇంట్లోకి ప్రవేశించి భార్యభర్తలపై నాటు తుపాకీతో కాల్పులు జరిపాడు.ఈ ఘటనలో భార్యాభర్తలిద్దరికీ స్వల్పగాయాలు అయ్యాయి. గాయాలైన వారిని స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేసిన వైద్యులు వారికి ప్రాణాపాయం లేదని తెలిపారు. ఘటనపై సమాచారం

# రాహుల్‌పై పరువునష్టం కేసులో సుప్రీం స్టే అయితే ఆ వ్యాఖ్యలపై మాత్రం ఆగ్రహం

భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. మీరు నిజమైన భారతీయులే అయితే ఇలాంటి మాటలు మాట్లాడరని ఘాటు వ్యాఖ్యలు చేసింది. 'చైనా మన దేశ భూభాగాన్ని ఆక్రమించింది' అని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై దాఖలైన కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు పై వ్యాఖ్యలు చేసింది.జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణ చేపట్టింది. 'మీరు ప్రతిపక్ష నేత. పార్లమెంటులో చెప్పాల్సిన విషయాలను సోషల్ మీడియాలో ఎందుకు ప్రస్తావిస్తారు? 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుందని మీకు ఎలా తెలుసు?' అని రాహుల్ గాంధీని ఉద్దేశించి ధర్మాసనం ప్రశ్నించింది. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన విషయాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వార్నింగ్ ఇచ్చింది.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా 2022 డిసెంబర్‌లో గల్వాన్ ఘర్షణలపై మాట్లాడారు. గల్వాన్




ఘర్షణల తర్వాత చైనా సుమారు 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై ఓ రిటైర్డ్ రక్షణ అధికారి లక్నో కోర్టులో పరువునష్టం కేసు వేశారు. ఈ కేసు విచారణను రద్దు చేయాలని కోరుతూ రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను గతంలో అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది.దాంతో రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సోమవారం రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. లక్నో కోర్టులో జరుగుతున్న విచారణపై స్టే విధిస్తూ రాహుల్ గాంధీకి తాత్కాలిక ఊరటనిచ్చింది. అయితే రాహుల్ గాంధీ వ్యాఖ్యలను మాత్రం మాత్రం తీవ్రంగా తప్పుబట్టింది. జాతీయ బాధ్యతాయుతంగాఉండాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

# 2000 చ.కిలోమీటర్ల భూమి చైనా ఆక్రమించినట్లు మీకెలా తెలుసు రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు సీరియస్

**న్యూఢిల్లీ:** భారత భూభాగంలోని రెండు వేల చదరపు కిలోమీటర్ల భూమిని చైనా ఆక్రమించినట్లు రాహుల్ గాంధీ గతంలో వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. దానిపై ఇవాళ సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. మన భూమిని చైనా ఆక్రమించినట్లు మీకెలా తెలుసు అని కోర్టు అడిగింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాషితో కూడిన ధర్మాసనం ఈ కేసులో ఇవాళ వాదనలు చేపట్టింది. అయితే క్రిమినల్ పరువునష్టం కేసులో సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది.భారత్ జోడో యాత్ర సమయంలో రాహుల్ గాంధీ తన సోషల్ మీడియాలో కొన్ని ఆరోపణలు చేశారు. రెండువేల చదరపు కిలోమీటర్ల నేలను చైనాకు సరెండర్ చేసినట్లు ఆరోపించారు. గల్వాన్ ఘర్షణ తర్వాత ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు ఆయన అన్నారు. ప్రధాని మోదీ, ప్రభుత్వం ఆ భూమిని సరెండర్ చేసినట్లు ఆరోపించారు. అయితే భారత్‌కు చెందిన రెండువేల చదరపు కిలోమీటర్ల నేలను చైనా ఆక్రమించినట్లు మీకు ఎలా తెలుసు అని కోర్టు ప్రశ్నించింది. ఒకవేళ మీరు నిజమైన భారతీయుడే అయితే, మీరు ఇలాంటివి చెప్పేవారు కాదని జస్టిస్ దత్త పేర్కొన్నారు. ఆక్రమణ సమయంలో మీరు అక్కడ ఉన్నారా, లేక మీ దగ్గర ఏదైనా విశ్వసనీయ సమాచారం ఉందా అని రాహుల్ గాంధీని



ప్రశ్నించారు.కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదించారు. ఈ విషయాలను మాట్లాడలేనప్పుడు, అతను ఎలా ప్రతిపక్ష నేత అవుతారని సింఘ్వీ తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్ బోర్డర్‌లో భారతీయ ఆర్మీని చైనీస్ సైనికులు కొడుతున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే ఇలాంటి వ్యాఖ్యలను సోషల్ మీడియాలో ఎందుకు చేస్తున్నారని, ఆ అంశాలను ఎందుకు పార్లమెంట్‌లో ప్రశ్నించడంలేదని కోర్టు చెప్పింది. 19(1)(ఏ) భావ స్వేచ్ఛ హక్కు ఉంది కదా అని సోషల్ మీడియాలో ప్రశ్నించడం కాదు అని, బోర్డర్ అంశంపై పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడడం లేదని కోర్టు రాహుల్‌ను నిలదీసింది. రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు వేసి వేధించడం సరికాదు అని సింఘ్వీ అన్నారు. దీంతో క్రిమినల్ ప్రోసీడింగ్స్‌పై సుప్రీం స్టే ఇచ్చింది. మూడు వారాల తర్వాత మళ్లీ ఈ కేసులో వాదనలు జరపనున్నారు.రాహుల్ గాంధీకి లక్నో కోర్టు సమన్లు జారీ చేసింది. దాన్ని అలహాబాద్ హైకోర్టు సమర్థించింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీంను ఆశ్రయించారు. రాహుల్‌పై లాయర్ వివేక్ తివారీ కేసు దాఖలు చేశారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మాజీ డైరెక్టర్ ఉదయ్ శంకర్ శ్రీవాత్సవ్ తరపున కేసు ఫైలైంది. గల్వా న్ ఘర్షణపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు భారతీయ సైనిక బలగాలను నిర్వీర్యం చేస్తున్నట్లు ఉందని కేసులో ఆరోపించారు.

# శ్రీకృష్ణుడే మొదటి రాయబారి సుప్రీంకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** బృందావనంలోని శ్రీ బాంకే బిహారీ టెంపుల్ ట్రస్ట్ వివాదంలో సుప్రీంకోర్టు సోమవారంనాడు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 'శ్రీకృష్ణుడే మొదటి రాయబారి' అని పేర్కొంది. మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకునేందుకు ఇరు పక్షాలు ప్రయత్నించాలని సూచించింది.ఆలయ నిధుల నుంచి రూ.500 కోట్లతో టెంపుల్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రతిపాదిస్తూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. అయితే దీన్ని టెంపుల్ ట్రస్టు సవాలు చేసింది. దీనిపై విచారణ సందర్భంగా శ్రీకృష్ణుడి రాయబారం గురించి సుప్రీంకోర్టు ప్రస్తావించింది. 'శ్రీకృష్ణుడే మొదటి రాయబారి. దయచేసి మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకునే ప్రయత్నం చేయండి' అని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వానికి, టెంపుల్ ట్రస్టుకు మధ్య సమస్య పరిష్కారానికి కమిటీని ప్రతిపాదించింది. ఆర్డినెన్స్ ఆమోదించడంలో తొందర ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. యూపీ ప్రభుత్వ ఆర్డినెన్స్ రాజ్యాంగబద్ధతను పరిశీలించాలని అలహాబాద్ హైకోర్టును



ఆదేశించింది.కాగా, కారిడార్ రీడవలప్‌మెంట్ కోసం ప్రైవేటు ఓనర్లకు పరిహారం చెల్లించి ఎందుకు భూములను సేకరించరాదని గత విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం అనుకుంటే చట్టప్ర కారం చేయడానికి అడ్డేము ంటు ందని ప్రశ్నిం చింది. గత మేలో కూడా సుప్రీంకోర్టు యూపీ సర్కార్‌ను ప్రశ్నించింది. టెంపుల్ మేనిజిమెంట్‌పై రెండు ప్రైవేటు పార్టీల మధ్య లిటిగేషన్ ఉండగా యూపీ ప్రభుత్వం ఎందుకు హైజాక్ చేయాలని చూస్తోందని నిలదీసింది. 2022లో జన్మాష్టమి ఉత్సవాల్లో తొక్కిసలాట తరహా ఘటన చోటుచేసుకుని ఇద్దరు భక్తులు మరణించడంతో ఆలయ రీడవలప్‌మె ంట్‌కు డిమాండ్లు వచ్చాయి. క్రౌడ్ ప్రెజర్, భద్రత దృష్ట్యా కారిడార్‌ను అభివృద్ధి చేయాలని 2023 సెప్టెంబర్‌లో అలహాబాద్ హైకోర్టు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఈసీ తొలగిస్తున్నది: ప్రశాంత్ కిషోర్

**పాట్నా:** ఓటర్ల జాబితా నుంచి ఓటర్ల పేర్లను ఎన్నికల సంఘం (ఈసీ) తొలగిస్తున్నదని జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ ఆరోపించారు. అయితే ఓటర్ జాబితాలో పేర్లు ఉన్న వారు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, సీఎం నితీశ్ కుమార్‌ను తొలగించడానికి సరిపోతారని అన్నారు. ఆదివారం ఏఎన్ఐతో ప్రశాంత్ కిషోర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌పై మండిపడ్డారు. మాట్లాడటానికి ఏ సమస్యలు ఆయనకు కనిపించలేదని, అందుకే ముసాయిదా ఓటర్ల జాబితాలో తన పేరు లేదని తేజస్వీ యాదవ్ అంటున్నారని విమర్శించారు.కాగా, ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఈసీ తొలగిస్తున్నదని, ఇందులో ఎలాంటి సందేహం లేదని ప్రశాంత్ కిషోర్ ఆరోపించారు. అయితే ఎంతమంది పేర్లు తొలగిస్తారని



ప్రశ్నించారు. అయినప్పటికీ బీహార్‌లో బీజేపీ, నితీశ్ కుమార్‌ను తొలగించడానికి జాబితాలో ఉన్న ఓటర్లు సరిపోతారని తెలిపారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌పై మండిపడ్డారు. మాట్లాడటానికి ఏ సమస్యలు ఆయనకు కనిపించలేదని,జాబితాలో పేర్లు లేని వారు ఈసీతో పోరాడుతారని అన్నారు.మరోవైపు ఢిల్లీలో బీహార్ ప్రజలను రాహుల్ గాంధీ 'ఎగతాళి' చేస్తున్నారని ప్రశాంత్ కిషోర్ ఆరోపించారు. అలాగే పలు రాష్ట్రాల్లో బీహారీలపై దాడి జరిగినప్పుడు ఆయన ఖండించకపోగా ఉదాసీనత చూపిస్తున్నారని విమర్శించారు.

# రఘురామ కేసులో మరో కీలక పరిణామం

**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎంపీ రఘురామ కృష్ణరాజుపై పెట్టిన కేసును ఇక కొనసాగించలేనని సుప్రీంకోర్టుకు ఫిర్యాదుదారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తెలిపారు. 2022 జూన్‌లో రఘురామ, ఆయన కొడుకు భరత్‌పై ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఫరూక్‌భాష కేసు పెట్టారు. బౌల్డర్‌హిల్స్‌లో ఉన్న రఘురామ ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. స్థానిక గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి రఘురామ, ఆయన భద్రతా సిబ్బంది ఫిర్యాదు చేశారు. డ్యూటీలో ఉన్న తనపై దాడికి పాల్పడ్డారని రఘురామ, ఆయన కొడుకు భరత్, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై అదే పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న గచ్చిబౌలి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గచ్చిబౌలి పోలీసులు తమ ఫిర్యాదును పట్టించుకోకుండా... తమపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని హైకోర్టులో సవాలు చేశారు రఘురామ.



హైకోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టును రఘురామ ఆశ్రయించారు. రఘురామ పిటిషన్‌పై జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీగా 'వై' క్యాటగిరిలో సీఆర్‌పీఎఫ్ భద్రత ఉన్న సమయంలో అనేక ఘటనలు జరిగాయని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు రఘురామ తరపు సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకుని పోలీసు స్టేషన్‌లో అప్పజెప్పి... ఫిర్యాదు చేస్తే పోలీసులు తమపైనే ఎదురు కేసు పెట్టారని రఘురామ న్యాయవాది వివరించారు. వరుస ఘటనలకు సంబంధించిన వివరాలు కోర్టుకు అందించాలని రఘురామ న్యాయవాదిని ఆదేశించింది సుప్రీంకోర్టు ధర్మాసనం. అదే సమయంలో ఫిర్యాదు దారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తరపు న్యాయవాది జోక్యం చేసుకున్నారు. ఇకపై ఈ కేసును కొనసాగించేందుకు సిద్ధంగా ఆయన లేరని తనకు సమాచారం పంంనట్లు ఫరూక్‌భాష న్యాయవాది తెలిపారు. అందుకు అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది ధర్మాసనం. విచారణను రెండు వారాలు సుప్రీంకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# రెండు ఓటరు కార్డుల వివాదం తేజస్విపై ఫిర్యాదు

**పాట్నా:** ఓటర్ల జాబితాలో తన పేరు లేదంటూ ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ చేసిన వ్యాఖ్యలపై ఓవైపు ఎన్నికల కమిషన్ నోటీసు జారీ చేయగా, మరోవైపు వేర్వేరు నెంబర్లతో రెండు ఓటరు కార్డులు కలిగి ఉన్నారంటూ ఆయనపై తాజాగా ఫిర్యాదు నమోదైంది. పాట్నాలోని డిఘా పోలీసు స్టేషన్‌లో రాజీవ్ రంజన్ అనే న్యాయవాది ఈ ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఫిర్యాదుపై ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు



కాలేదు.బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్-నవంబర్‌లో జరగాల్సి ఉండగా ఈసీ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై విపక్షాల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయితే ఎస్ఐఆర్ ప్రక్రియను కొనసాగించిన ఈసీ ఆగస్టు 1న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఈ క్రమంలో తేజస్వి యాదవ్ గత శనివారంనాడు మీడియా సమావేశంలో తన ఓటర్ ఐడీని చూపిస్తూ తన పేరు ఓటర్ల జాబితాలో లేదని చెప్పారు. దీనిపై ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించింది. పాట్నాలోని బిహార్ యానిమల్ సైన్సెస్ యూనివర్శిటీలోని 204వ పోలీస్ స్టేషన్‌లో సీరియల్ నెంబర్ 416లో తేజస్వి పేరు ఉందని తెలిపింది. ఆయన ఎపిక్ నెంబర్ 0456228 అని తెలిపింది. అయితే తేజస్వి మీడియా సమావేశంలో చూపించిన ఎపిక్ నెంబర్ 2916120గా ఉంది. 2015 నుంచి 2020 పోల్స్ వరకూ ఆ కార్డు చెల్లుబాటును కలిగి ఉంది.రెండు ఎపిక్‌లు కలిగి ఉండటం క్రిమినల్ నేరమని బీజేపీ తప్పుపట్టడంతో ఈసీ స్పందించింది. తేజస్వి మీడియా సమావేశంలో చూపించిన ఎపిక్ వివరాలను తమకు అందజేయాలని తేజస్వికి ఇచ్చిన నోటీసులో ఈసీ కోరింది. వివరాలు అందజేస్తే దానిపై దర్యాప్తు జరుపుతామని తెలిపింది.

# మతమార్పిడికి నిరాకరించిందని గొంతుకోసి చంపిన ప్రియుడు

**మధ్యప్రదేశ్:** మతమార్పిడికి నిరాకరించిందనే కోపంతో ఓ యువకుడు ప్రియురాలిని హత్య చేసిన ఉదంతం సంచలనం రేపుతోంది. పెళ్లి విషయం గురించి ప్రియురాలితో మాట్లాడుతూనే హఠాత్తుగా కత్తి తీసి ఆమె గొంతు కోశాడు. అనంతరం చనిపోయేవరకూ పలుమార్లు పొడిచి చంపాడు. మధ్యప్రదేశ్‌లోని బుర్హాన్‌పూర్ లో ఈ దారుణ ఘటన వెలుగుచూ



సింది. నేపానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నవారాలో జరిగిన ఈ దుర్ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మధ్యప్రదేశ్ అంతటా తీవ్ర సంచలనం సృష్టించిన ఈ హత్యోదంతం నేపానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నవారా గ్రామంలో చోటుచేసుకుంది. భాగ్య శ్రీ నామ్‌దేవ్ ధనుక్(35) అనే మహిళను ఇస్లాం మతంలోకి మారమని ఆమె ప్రియుడు షేక్ రయీస్ (42) ఒత్తిడి చేశాడు. బాధితురాలి ఇంట్లోనే ఈ విషయమై ఇద్దరి మధ్య వాదోపవాదాలు జరిగాయి. రయీస్ ఎంత ప్రయత్నించినప్పటికీ భాగ్య శ్రీ ఒప్పుకోలేదు. దీంతో రెచ్చిపోయిన రయీస్ కత్తితో ఆమె గొంతు కోసి చంపాడు. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కొన్ని గంటల్లోనే పోలీసులు నిందితులను అరెస్టు చేశారు.బాధితురాలి సోదరి సుభద్ర బాయి చెప్పిన వివరాల ప్రకారం, 'రయీస్ చాలా కాలంగా వివాహం, మత మార్పిడి కోసం నా చెల్లెలిపై ఒత్తిడి తెస్తున్నాడు. చాలా సార్లు ఆమె జుట్టు పట్టుకుని కొట్టేవాడు. శారీరకంగా హింసించేవాడు. ఎంత బలవంతం చేసినప్పటికీ నా సోదరి మతమార్పిడికి నిరాకరించింది. దీంతో రాత్రి 11 గంటల సమయంలో ఇంట్లోకి వచ్చినపుడు ఆమె గొంతు కోసి చంపేశాడు'.హత్య గురించి సమాచారం అందిన వెంటనే బుర్హాన్‌పూర్ ఎస్పీ దేవేంద్ర కుమార్ పాటిదార్, ఏఎస్పీ ఏఎస్ కనేష్ నేపానగర్‌కు చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రాథమిక దర్యా ప్తు అనంతరం నిందితుడిపై హత్య, దారుణం సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కస్టడీ విధించారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల రీ షెడ్యూలింగ్ కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి వివరణ


**ఢిల్లీ:** లోక్‌సభలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మాట్లాడారు. ఎంపీ చామల అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గించే అంశం పరిశీలిస్తామని పంకజ్ చౌదరి తెలిపాం ు. రుణాల చెల్లింపు రీ షెడ్యూల్ మార్పు



చేస్తే, ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ వ్వరం ప్రాజెక్టు ఖాతాను స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల రిస్ట్రక్చర్‌కు తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని గుర్తుచేశారు కేంద్రమంత్రి పంకజ్ చౌదరి.కాళేశ్వరం ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్‌లో రుణాలు ఇచ్చాయని కేంద్రమంత్రి పంకజ్ చౌదరి స్పష్టం చేశారు. పీఎఫ్సీ, ఆర్ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ లాంటి వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయని.. వారికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్ఈసీ పొడిగించిందని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపు పరిశీలిస్తామని చెప్పుకొచ్చారు. రుణాల చెల్లింపు షెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతాను స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు తగ్గుతుందని కేంద్రమంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు.

# భర్త ఆదాయాన్ని భార్య తెలుసుకోవచ్చు

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 04:** తన భర్త వాస్తవ ఆర్థిక పరిస్థితిని బ్యాంకు అధికారుల ద్వారా భార్య తెలుసుకోవచ్చునని ఢిల్లీ హైకోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. ఈ మేరకు జస్టిస్ రవీంద్ర దుడేజా 11 పేజీల తీర్పును ఇచ్చారు. క్రిమినల్ ప్రోసిజర్ కోడ్ 311 అనుసరించి ఆయన పైవిధంగా తీర్పు ఇచ్చారు. గతంలో ఇదే అంశంపై ఆమె ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు.




అయితే ఆమె అభ్యర్థనను ఫ్యామిలీ కోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో ఢిల్లీ హైకోర్టును ఆమె ఆశ్రయించారు.ఈ కేసులో తీర్పుపై జస్టిస్ రవీంద్ర దుడేజా స్పందిస్తూ.. పిటిషనర్ కోరిన సాక్ష్యాలు, పత్రాలు చూపక పోవడం అసంబద్ధమైన అంశమని వ్యాఖ్యానించారు. ఇవి భార్య భరణానికి సంబంధించి.. ప్రత్యక్ష ప్రభావాన్ని నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. భర్తలు తరచుగా తమ వాస్తవ ఆదాయాలను భార్యల వద్ద గోప్యంగా ఉంచి.. భరణ బాధ్యతలను ఎగవేస్తుంటారని అభిప్రాయపడ్డారు. భార్యాభర్తల మధ్య విభేదాలు ఉన్నప్పుడు.. చాలా సార్లు భర్తలు తమ వాస్తవ ఆదాయాన్ని చూపించకుండా ఉంటారని వివరించారు.

# లైఫ్ సైన్సెస్ రంగంలో చారిత్రక మైలురాయిగా హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ ఆగస్టు 4: తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే చేసిన ప్రయత్నాల ఫలితంగానే హైదరాబాద్ నగరం ప్రపంచ స్థాయి గ్లోబల్ జీసీసీ రాజధానిగా ఎదిగిందని వ్యాఖ్యానించారు. ఇందుకు ఇవాల్టి ఈ కార్యక్రమమే తిరుగులేని నిదర్శనమని నొక్కిచెప్పారు. తమ ప్రభుత్వ చిత్తశుద్ధి, దృష్టికోణం, కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందని చెప్పుకొచ్చారు. ఈ విజయం సాధించడంలో అహర్నిశలు శ్రమించిన మంత్రి శ్రీధర్ బాబుకి, జయేష్ రంజన్‌కి, పాలుపంచుకున్న అధికారుల ందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు సీఎం రేవం త్‌రెడ్డి.ఇది తెలంగాణ రైజింగ్..ఇది తెలంగాణ రైజింగ్ 2047 దిశగా తాము వేసిన మరొక ముఖ్యమైన అడుగని ఉద్ఘాటిం చారు.(సోమవారం) గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని ప్రారంభించారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని ఉద్ఘాటించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్‌ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నామని వెల్లడించారు. తెలంగాణపై నిరంతర నమ్మకం ఉంచి, అండగా నిలిచి అన్ని విధాలుగా మద్దతు ఇస్తున్నందుకు పారిశ్రామికవేత్తలు-పెట్టుబడిదారులు, ప్రపంచ శ్రేణి కార్పొరేషన్లకు, కంపెనీలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. ఈ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తోందని వెల్లడించారు సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో టాలెంట్, లీడర్‌షిప్.'ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్, లీడర్‌షిప్, విజన్, మంచి పాలసీ, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందింది. 2000కు పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. 200కు పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి మూడు టీకాల్లో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారతదేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన - అభివృద్ధి సముదాయంగా నిలిచింది' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.బయోటెక్నాలజీ సంస్థలకు గమ్యస్థానంగా హైదరాబాద్.'ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యం కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టుకు చేరుకున్నాం. మధుమేహం, అంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాల్లో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్ ఛేంజర్‌గా నిలిచిపోతుంది. ఎలీ లిల్లీ సంస్థ చేసిన కృషి మిలియన్ల మంది జీవితాలను ప్రభావితం చేయడంతో వారిని రక్షించడానికి తోడ్పడింది. నేను, మా ప్రభుత్వం అన్ని వేళలా మీకు అండగా ఉంటాం. పారదర్శకత, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తాం. హైదరాబాద్‌లో పని చేయబోయే ఎలీ లిల్లీ ఉద్యోగులు.. కేవలం హైదరాబాద్‌లో నివసించడం, పనిచేయడం మాత్రమే కాదు ఇప్పుడు మీరు మా కుటుంబ సభ్యులుగా మారారు. మీరు హైదరాబాద్ నుంచి గ్లోబల్ హెల్త్‌కేర్ భవిష్యత్తును తీర్చిదిద్దనున్నారు. మీ సహకారంతో, తెలంగాణను భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా మాత్రమే కాకుండా. ప్రపంచంలో ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలకు నంబర్ వన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. మనమందరం కలిసి కొత్త ఆవిష్కరణలకు కృషి చేద్దాం, ప్రజల జీవితాలను మారుద్దాం, ప్రపంచ ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తును పునర్: నిర్మిద్దాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# శిబూసోరెన్ మృతి జాతీయ ఫెడరల్ రాజకీయాలకు తీరని లోటు



సిద్దిపేట: ముక్తి మోర్చా అధినేత, మాజీ ముఖ్యమంత్రి, శిబూసోరెన్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కల్వకంట్ల చంద్రశేఖర్ రావు సంతాపం వ్యక్తం చేశారు. ఆదివాసీల హక్కుల కోసం , ప్రాంతీయ అస్తిత్వం కోసం శిబూసోరెన్ చేసిన పోరాటం.. తెలంగాణ రాష్ట్ర సాధనకు స్ఫూర్తి అని కొనియా డారు. శిబూసోరెన్ మరణం దేశ అస్తిత్వ, జాతీయ ఫెడరల్ రాజకీయాలకు తీరని లోటని కీర్తించారు. శిబూసోరెన్ మరణం జార?ండ్, తెలంగాణ వంటి దేశ ప్రాంతీయ అస్తిత్వ రాజ కీయాలకు, జాతీయ ఫెడరల్ స్ఫూర్తికి, ఆదివాసీ సమాజానికి, తీరని లోటని ప్రశంసించారు. ఈ మేరకు కేసీఆర్ (సోమవారం) ఓ ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా శిబూసోరెన్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి వారందించిన సహకారాన్ని కేసీఆర్ స్మరించుకున్నారు. దేశ ఫెడరల్ స్ఫూర్తిని ప్రతిఫలించే దిశగా, శిబూ సోరెన్ చేపట్టిన జార?ండ్ స్వరాష్ట్ర ఏర్పాటు ఉద్యమం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని ఉద్ఘాటించారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపన సమయంలో శిబూ సోరెన్‌ని హైదరాబాద్‌లో జరిగిన తొలి సభకు మొదటి అతిథిగా ఆహ్వానించుకున్నామని గుర్తుచేశారు. నాటి తెలంగాణ ఉద్యమానికి వారు తెలిపిన సంపూర్ణ సంఘీభావం మర్చిపోలేనిదని కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించిన శిబూసోరెన్, తాను ప్రారంభించిన తెలంగాణ మలిదశ ఉద్యమానికి అండగా నిలిచారని కేసీఆర్ తన కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో కూడా శిబూసోరెన్ మద్దతుగా నిలిచారని కేసీఆర్ చెప్పుకొచ్చారు. జార?ండ్, తెలంగాణ ప్రజల ఉద్యమ విజయాలు...దేశ ఫెడరల్ స్ఫూర్తికి, ప్రాంతీయ, సామాజిక న్యాయానికి దిక్సూచిగా నిలిచాయని అభివర్ణించారు. శిబూసోరెన్ పార్టీ, తెలంగాణ ఉద్యమ సమయంలో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటంతో, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఒత్తిడి తేవడంలో కీలక పాత్ర పోషించిందని కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 2022లో జార?ండ్‌లో శిబూసోరెన్‌ని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్న విషయాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. శిబూసోరెన్ ఆత్మకు శాంతి చేకూరాలని కేసీఆర్ ప్రార్థించారు. తండ్రిని కోల్పోయి దు:ఖసంద్రంలో మునిగిన వారి కుమారుడు జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్‌కు, వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు

# మేం సీనియర్లం రేవంత్ రెడ్డి జూనియర్ అయినా



నల్గొండ: తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్ అంశాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. ఏబీఎన్‌తో ఎక్స్‌క్లూజివ్‌గా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ స్కాంలో ఉన్న ఎవరైనా సరే జైలుకు వెళ్లక తప్పదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్ల వద్దే కోట్లు దొరుకుతున్నాయంటే... ఆ సమయంలో అధికారంలో ఉన్న కేసీఆర్, హరీష్ రావు వద్ద ఎన్ని కోట్లు ఉండొచ్చో ఊహించుకోవచ్చన్నారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరుగుతోందని, కేబినెట్ సమావేశం తర్వాత అధికారికంగా వివరాలు వెల్లడిస్తారని తెలిపారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.20వేల కోట్లతో 119 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి ప్రణాళిక వేశామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. నల్గొండ నియోజకవర్గంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ స్కూళ్లను 9 నెలల్లో పూర్తి చేసే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని, 6 వేల పాఠశాలలు మూసివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను ప్రాధాన్యతగా తీసుకుంటోందని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడుతూ.. తాను, ఉత్తమ్ సీనియర్లుగా ఉన్నా జూనియర్ అయిన రేవంత్ రెడ్డి అందరినీ గౌరవిస్తున్నారని, పార్టీ ఒక టీమ్ వర్క్‌లా పనిచేస్తోందని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన రాజీనామా వృథా కాలేదని పేర్కొన్న మంత్రి, అప్పుడు మనం చేసిన త్యాగాలు ఇప్పుడు ఫలిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత వ్యవహారం గురించి మీడియా ప్రశ్నించగా.. కవిత ఎవరో తనకు తెలియదని కామెంట్స్ చేశారు. ఈ నేపథ్యంలోనే బనకచర్ల ప్రాజెక్ట్‌ను కట్టనివ్వమని, శ్రీశైలం ప్రాజెక్టును కాపాడతామని వివరించారు. నల్గొండ జిల్లాను సస్యశ్యామలంగా మారుస్తామని హామీ ఇచ్చారు. రైతుల అభివృద్ధికి అవసరమైన నీటి ప్రాజెక్టులపై కట్టుబడి ఉన్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఈ లిల్లీపుట్ ఎవరు ఆమె లెక్కేంది

**- కవిత, జగదీశ్‌రెడ్డి మధ్య మాటల మంటలు**



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం లో పదేళ్లపాటు తిరుగులేని ఆధిపత్యాన్ని చూపిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం ఒడిదొడుకులకు లోనవుతోంది. ఆ పార్టీలో ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కాని పరిస్థితి నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీకి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటును సైతం గెలుచుకోలేకపోవడంతో ఆ పార్టీకి ప్రతిష్టకు మరింత భంగం కలిగింది. అలాగే పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటుండటంతో పార్టీ అధినేత కేసీఆర్ ఆయన తనయుడు కేటీఆర్‌కి సతమత మవుతున్నారు. ఇదిలా ఉండగా పార్టీలోని తాజా పరిస్థితులు పెద్ద తలనొప్పిలా మారాయి. కవిత, జగదీష్ రెడ్డిల మధ్య జరుగుతున్న మాటల యుద్ధంతో బీఆర్ఎస్ పార్టీలో కుదుపు మొదలైంది.జగదీష్ రెడ్డి ఓ "లిల్లీపుట్ నాయకుడు" : కవితబీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డికి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కవిత "లిల్లీపుట్ నాయకుడు" అంటూ జగదీష్ రెడ్డిని విమర్శించగా, ఆయన ఘాటుగా బదులిచ్చారు. "నా ఉద్యమ ప్రస్థానం గురించి కవితమ్మకు ఉన్న జ్ఞానానికి జోహార్లు. కేసీఆర్ శత్రువులు మాట్లాడిన మాటల్నే ఆమె మళ్ళీ చెబుతోంది" అంటూ ఎద్దేవా చేశారు. ఈ వివాదం పార్టీలో తీవ్ర చర్చకు దారితీసింది. బీఆర్ఎస్ లోపల జరుగుతున్న ఈ గొడవ పార్టీ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.కేసీఆర్ లేకపోతే.. ఆ లిల్లీపుట్‌కు అడ్రస్ ఎక్కడిది 'కేసీఆర్ లేకపోతే ఈ లిల్లీపుట్‌కు గుర్తింపు ఎక్కడిది. అసలు తెలంగాణ ఉద్యమంలో వాళ్ల పాత్ర ఏంటి. ఉమ్మడి నల్గొండ జిల్లా లో పార్టీని భ్రష్టుపట్టించి చావు తప్పి కన్నులొ ట్టబోయినట్లు ఒక్కడే గెలిచిండు. కేసీఆర్ అనే వ్యక్తి లేకపోతే అసలు ఈ లిల్లీపుట్‌కు అడ్రస్ ఎక్కడిది. నా గురించి అంత నీచంగా మాట్లాడితే బీఆర్ఎస్ నేతలు స్పందించకపోవటం దారుణం. ఓ పెద్ద నాయకుడు దీని వెనక ఉన్నాడు. నిన్నకాక మొన్న వచ్చిన పిల్ల నాయకులు కూడా నా గురించి తప్పుగా మాట్లాడుతున్నారు.' అంటూ కవిత హాట్ కామెంట్స్ చేశారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో చర్చకు దారి తీశాయి.ఆమె గురించి మాట్లాడటానికి ఏమీ లేదు : జగదీశ్ రెడ్డి కవిత చేసిన తీవ్ర వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికూడా ఘాటుగా స్పందించారు. "నా ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి కవితమ్మకు ఉన్న జ్ఞానానికి నా జోహార్లు. కేసీఆర్ శత్రువులైన రేవంత్, రాధాకృష్ణ లాంటి వారు నా గురించి మాట్లాడిన మాటల్ని ఆమె మరొక్కసారి వల్లె వేసేందుకు చేసిన ప్రయత్నానికి నా సానుభూతిని తెలియజేస్తున్నా" అంటూ ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'ఆమె గురించి మాట్లాడటానికి ఏమీ లేదు. ఆమె గురించి పార్టీలో ఎవరూ పెద్దగా మాట్లాడుకోరు. ఆమె పార్టీలో ఉంటే ఒక ఎమ్మెల్సీ మాత్రమే, బయటకు వెళ్తే ఆమెకు ఎలాంటి విలువ ఉండదు' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు కౌంటర్‌గా తాజాగా కవిత లిల్లీపుట్ అంటూ సంచలన కామెంట్స్ చేశారు.

# సమస్యల పరిష్కారంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘాలు విఫలం



రామవరం, ఆగస్టు 04 : సొంతింటి కల నెరవేర్చలేకపోవడం, ఇన్‌కం ట్యాక్స్ రద్దు చేయించక పోవడం, మారు పేర్ల సమస్యను తీర్చలేకపోవడం ఇలా ఒక్కటేమిటి అన్ని సమస్యల పరిష్కారంలో గుర్తింపు ప్రాతినిధ్యం వహిస్తున్న సింగరేణి కార్మిక సంఘాలు విఫలం చెందాయని హెచ్‌ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహ్మద్ తెలిపారు. సోమవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని పీవీకే 5 ఇంక్లైన్ గని వద్ద హెచ్‌ఎంఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి హెచ్‌ఎంఎస్ అధ్యక్షుడు తిప్పారపు సారయ్య, రియాజ్ అహ్మద్ పాల్గొని మాట్లాడారు. దాదాపు ఏడు సంవత్సరాలుగా కొత్తగూడెం ఏరియాలో సర్ఫేస్ కౌన్సిలింగ్ నిర్వహించకపోతే పలుమార్లు వినతి పత్రాలు అందజేసినా మేనేజ్‌మెంట్ వైఖరిలో మార్పు లేకపోవడం వల్ల, లోపభూయిష్టమైన సర్కులర్లతో కార్మిక వర్గాన్ని అన్యాయం చేస్తూ మేనేజ్‌మెంట్ చేపట్టే చర్యలకు వ్యతిరేకంగా హెచ్‌ఎంఎస్ తెలియజేయడం జరిగిందన్నారు.మాయమాటలతో మభ్యపెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. డెసిగ్నేటెడ్ కార్మికులను జనరల్ అసిస్టెంట్ ఫస్ట్ కేటగిరి చేయడం, పారదర్శకత లేని పివికే సొసైటీ గురించి, ఇంక్రిమెంట్లు కల్పించడంలో విఫలం కావడం, రెండు కోటర్లు ఉన్నాయని సాకుతో ఒక కోటర్ హ్యాండ్ ఓవర్ చేసినా కార్మికుల జీతాల నుంచి పీనల్ రెంట్ రూపంలో విధించే కోత గురించి ప్రస్తావించడం, ఏళ్లు గడుస్తున్నా జూనియర్ అసిస్టెంట్ ఎగ్జామి నేషన్ నిర్వహించక వికే ఓ సి ప్రారంభించడంలో అలసత్వం ప్రదర్శించడం.

# ఉపాసనకు రేవంత్ సర్కార్ కీలక బాధ్యతలు





హైదరాబాద్, ఆగస్టు 4: మెగాస్టార్ కోడలు, రామ్ చరణ్ భార్య ఉపాసనకు తెలంగాణ సర్కార్ కీలక బాధ్యతలు అప్పగించింది. స్పోర్ట్స్ హబ్ కోచైర్మన్‌గా ఆమెను నియమించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్‌రెడ్డికి ఉపాసన ధన్యవాదాలు తెలిపారు.ఈ వార్త అప్డేట్ చేయబడుతోంది.నిన్న సీఎంతో చిరు.అయితే.. నిన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని మెగాస్టార్ చిరంజీవిమర్యాదపూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. దీనికి సంబంధించిన వీడియోను సీఎంవో ఎక్స్ వేదికగా పోస్టు చేసిన విషయం తెలిసిందే. కాగా, నిన్న చిరంజీవి సీఎంను కలవడం ఈ రోజు ఉపాసనను తెలంగాణ స్పోర్ట్స్ హబ్ కోఛైర్మన్‌గా నియమించడంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.గౌరవంగా భావిస్తున్న..తనకి స్పోర్ట్స్ హబ్ కోచైర్మన్ పదవి రావడంపై ఉపాసన ఎక్స్ వేదికగా స్పందించారు. తెలంగాణను ప్రపంచ క్రీడా శక్తిగా తీర్చిదిద్దిన ప్రతినిధి సంజీవ్ గోయెంకాతో పనిచేయడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. తనకి పదవి బాధ్యతలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు చెప్పారు. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలను నిర్మించడానికి, రాష్ట్రంలో భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న క్రీడా పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి ఇది ఒక శక్తివంతమైన అడుగుగా ఉపాసనరాసుకొచ్చారు.

# కవితకు షాక్ ఇచ్చిన కోర్టు



హైదరాబాద్, ఆగస్ట్ 04: ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరపున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు. ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు.రాష్ట్ర గవర్నర్‌పై సుప్రీంకోర్టులో కేసు వేయండంటూ అధికార పార్టీ నేతలకు హితవు పలికారు. ఢిల్లీలో టైమ్ పాస్ ధర్నాలు చేస్తే తెలంగాణ బీసీ బిడ్డలు ఊరుకోరని హెచ్చరించారు. ఈ దీక్ష విరమించినా.. మళ్లీ సమాలోచనలు చేసి మరో రూపంలో పోరాటం చేస్తామని వెల్లడించింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కేటాయించకుండా ఎన్నికలకు వెళ్తే వాటిని ఎలా ఆపాలో తనకు తెలుసునన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా వస్తాయనే నమ్మకం తనకు ఉందని ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత విశ్వాసం వ్యక్తం చేశారు.

# విద్య, వైద్యాన్ని జాతీయాకరణ చేయాల్సిన అవసరముంది : ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





తొగుట, ఆగస్టు 4 : 78 ఏళ్ల స్వాతంత్ర భారతంలో నేటికీ విద్య, వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారిందని, విద్య, వైద్యాన్ని జాతీయాకరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. తొగుట మండలం ఘన్‌పూర్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మనుమలు, మనుమరాలు ఎండీ కరీమోద్దీన్, యాసీనుద్దీన్ అయేషా సుల్తానాలు తమ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు బ్యాగులు సమకూర్చగా.. ఆయనతో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను రాజకీయాల్లోకి రాకముందే కేపీఆర్ ట్రస్ట్ ద్వారా పాఠశాలల్లో పుస్తకాలు, బ్యాగులు అందించడం జరిగిందని గుర్తు చేశారు. నేడు ప్రతి ఒక్కరి సంపాదనలో సింహభాగం విద్య, ఆరోగ్యానికి కేటాయిస్తున్నా.. నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా విద్య, ఆరోగ్య వ్యవస్థలో మార్పు రావడం లేదన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా అదే ధోరణి కనిపిస్తుంది. ఘనపూర్‌లో 10 మందికి పైగా టీచర్లు ఉన్నప్పటికీ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్నారు. ప్రభుత్వ టీచర్లు కానీ.. వారే ప్రయివేటు పాఠశాలల్లో పనిచేస్తున్న విషయాన్ని గుర్తించుకోవాలని ప్రజలను కోరారు.. ప్రభుత్వం కూడా ప్రైవేట్ కు ధీటుగా పాఠశాలలను తీర్చిదిద్దాలి.. రాజకీయాలు పక్కన పెట్టి భావి భారత సమాజం కోసం దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# స్థానిక సమస్యలపై ప్రజా ఉద్యమాలు : తమ్మినేని వీరభద్రం



నల్లగొండ, ఆగస్టు 04 : స్థానిక సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించనున్నట్లు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం తెలిపారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని అలకాపురి కాలనీలో గల కోటిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో సీపీఎం జిల్లా విస్తృత సమావేశం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి హాజరైన తమ్మినేని ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆగస్టు, సెప్టెంబర్ నెలలో గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 6 నుంచి 15 వరకు సమస్యలపై సర్వేలు, అధ్యయన బృందాలతో పర్యటన చేయాలన్నారు. ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు సంతకాల సేకరణ, 20 నుంచి 30వ తేదీ వరకు సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు, గ్రామ పంచాయతీల వద్ద ధర్నాలు నిర్వహించాలన్నారు. సెప్టెంబర్ 1న తాసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు, ముట్టడిలు నిర్వహించాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 11 ఏండ్లుగా ప్రజా సమస్యలను పరిష్కరించకుండా, భావోద్వేగాలను రెచ్చగొడుతూ విధ్వంసకర పాలన చేస్తుందని దుయ్యబట్టారు. దేశ పరువు దిగజారే విధంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్నా ఆ వ్యాఖ్యలను తిప్పికొట్టేందుకు ప్రధాని మోదీ నోరు ఎందుకు మెదపడం లేదో చెప్పాలన్నారు.ప్రజల దృష్టి మళ్లేలా కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, కాళేశ్వరం, బనకచర్ల పేరిట ప్రజల దృష్టి మళ్లిస్తుందని దుయ్యబట్టారు. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి ఇప్పుడు నిధుల కొరత పేరిట తప్పించుకోవడాన్ని ఆయన తీవ్రంగా నిరసించారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసేంత వరకు గ్రామ స్థాయిలో ప్రజలను చైతన్య పరిచి ఉద్యమాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# చట్టాలు కాలరాచి..నీతివాక్యాలు మాట్లాడడమా

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ మారడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పెద్దగా సంచలనం కలిగించ లేదు. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా పెద్దగా చర్చ సాగలేదు. ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడుతుందని బిఆర్ఎస్ ఆశపడింది. కానీ అలా జరగలేదు. అయితే ఈ విషయంలో ఎవరికి వారు తీర్పుపై తమకు అనుకూలంగా భాష్యాలు చెప్పుకున్నారు. నిజానికి చట్టాలను ఉల్లంఘిస్తున్న వారు చట్టాలను అమలు చేయాలని కోరడమే పెద్ద తప్పు. ఎన్నో చట్టాలను చట్టుబండలు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేల విషయంలో మాత్రమే వారిని అనర్హులను చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎందుకంటే వారు అధికారంలో ఉండగా గంపగుత్తగా టిడిపి, సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న విషయం ప్రజలు మరచిపోలేదు. వారిని ఎలా చేర్చుకున్నా తప్పే. ఎందుకంటే రాజకీయంగా నిజాయితీగా లేరని ఈ విషయం స్పష్టం చేసింది. దీనికి వక్రభాష్యాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలు మానుకోవాలి. గొర్రెల స్కామ్‌లో వేయికోట్లు, కాళేశ్వరంలో లక్షకోట్లు, రైతుబంధులో వేలకోట్లు, ఈ ఫార్ములా రేసులో కొన్నికోట్లు ఇలా దోచుకుని చట్టాలను చట్టుబండలు చేసి, ప్రజాధనాన్ని దోచుకున్న వారికి ఫలాన చట్టం అమలు చేయాలని కోరడం లేదా డిమాండ్ చేయడం సరికాదు. అలాంటి అర్హత వారికి ఎప్పటికీ లేదు. అందుకే సుప్రీం తీర్పు వచ్చినా ప్రజల్లో ఎక్కడా పెద్దగా స్పందన కానరావడం లేదు. ఇక సుప్రీం తీర్పు అమలు చేయాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి ఓ విషయం చెప్పుకోవాలి. హైదరాబాద్‌లో ఉమ్మడి ఎపిలో వైఎస్ సిఎంగా ఉన్న సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చారు. దీనిపై కోర్టులో నలిగి చివరకు సుప్రీం కోర్టు జర్నలిస్టులకు స్థలం అప్పగించాలని ఆదేశించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ ఇచ్చిన ఆదేశాన్ని కూడా ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆనాడు సుప్రీం తీర్పును పట్టించుకోని, అమలు చేయని పాలకులు బిఆర్ఎస్ నేతలు. తీర్పులను పట్టించుకోని వీరు పాలనకు అనర్హులు. చట్టాలను ఉల్లంఘించడం, వాటిని అమలు చేయకపోవడం, పూర్తిగా అవినీతిలో కూరుకు పోవడం,కుటంబ సభ్యులకే పదవులు కట్టబెట్టుకోవడం వంటి అనేక అరచకాలకు పాల్పడ్డవారు పాలకలుగా అనర్హులు. అలాంటి వారు సుప్రీం తీర్పు అమలుచేయాలని కోరడంలో అర్హత లేదు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపు తమదే అన్న ధీమాతో బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఉంటుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే ఉప ఎన్నికలు వస్తే ఇబ్బంది ఉంటుంది. అందుకే ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం లేకపోతే ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీలో కాకుండా అధికారంలో ఉన్న పార్టీలో ఉంటారు.బిఆర్ఎస్ నుంచి ఏడాది క్రితమే మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేవారు. ఇప్పటికే ఓ 20 మంది గోడదూకేవారు.ఈ నేపథ్యంలో ఎన్నికైన సభ్యులు చేజారి పోకుండా కాపాడు కోవడంతో పాటు, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని పార్టీ శ్రేణుల్లో నమ్మకం కల్పించేం దుకు బీఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. అందుకే ఉప ఎన్నికలు రావాలని కోరుకుంటోంది. ఈ కారణంగానే మూడు నెలల తర్వాత ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోంది. నిజానికి ఒకప్పుడు చట్ట సభల స్పీకర్లు పార్టీలకు అతీతంగా, న్యాయబద్ధంగా నడుచుకొనేవారు. వారి నిర్ణయాలు పార్టీలకు అతీతంగా చట్టబద్ధంగా ఉండేవి. కాలక్రమంలో స్పీకర్లు చట్టసభల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల ప్రయోజనాలకు అనుగుణంగా స్పీకర్లు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. గత బిఆర్ఎప్ ప్రభుత్వ హయాంలో నాటి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇలాగే వ్యవహరించారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకున్నారు. ఆనాడు లేని నిబంధనల గురించి ఇవాల బిఆర్ఎస్ వాదిస్తోంది. నిజానికి సభలోఅసలు చర్చకే ప్రాధాన్యం లేకుండా పోయింది. కేవలం ఇప్పుడే మళ్లీ అసెంబ్లీలో చర్చలు సాగుతున్నాయి. స్పీకర్లు సరైన నిర్ణయం తీసుకోక పోవడం వల్లనే స్పీకర్ల అధికారాల్లో జోక్యం చేసుకొవాలని సుప్రీం గడప తొక్కుతున్నారు. సర్వోన్నత న్యాయస్థానానికి సైతం పరిమితులు ఉన్నందున వివాదాలు సత్వరం పరిస్కారం కావడం లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందని బీఆర్ఎస్ ఆశించింది. అప్పటికే పార్టీ ఫిరాయించిన వారిపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటుందని బలంగా చెప్పడం ద్వారా మరికొందరు పార్టీ ఫిరాయించకుండా బీఆర్ఎస్ అడ్డుకోగలిగింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ఆ పార్టీకి ఆశాభంగం కలిగించింది. ఫిరాయింపుల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించింది. ఈ గడువుకు లోబడి స్పీకర్ నిర్ణయం తీసుకోని పక్షంలో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలన్నా, చట్టస భలు - న్యాయ వ్యవస్థ మధ్య ఘర్షణ తలెత్తరాదన్నా నిర్ణయాలు



తీసుకోవడంలో స్పీకర్‌కు పార్లమెంటు గడువు విధించాలని సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో పేర్కొంది. స్పీకర్ వద్ద వివాదాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండడం సరికాదు. ఫిరాయింపుల నిరోధక చట్టం అపహాస్యం కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలి. పాలకులుగా ఏ పార్టీ వారు ఉన్నా చట్టాలు సక్రమంగా అమలు కావాలి. అధికార పార్టీ ప్రయోజనాలు కాపాడటానికి స్పీకర్లు ప్రాధాన్యం ఇస్తున్నందున సమస్యలు వస్తున్నాయి. సకాలంలో నిర్ణయాలు వెలువడటం లేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన కొంత మంది ఎమ్మెల్యేలను నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఇలా చేయడం అనైతికం, అక్రమం అని టీఆర్ఎస్ అధినేతగా ఉన్న కేసీఆర్ ఆక్రోశించారు. ఒక పార్టీ తరపున గెలిచిన వారిని మరో పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక,ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ కూడా కాంగ్రెస్-తెలుగుదేశం -కమ్యూనిస్టు



పార్టీలకు చెందిన సభ్యులను తమ పార్టీలో కలుపుకొన్నారు. అప్పట్లో శాసనసభలో కేసీఆర్‌కు బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నందున భయంతో వీరిని చేర్చు కున్నారు. అయినా ఆనాడు తప్పని వాదించిన కెసిఆర్ తరవాత అదే పద్దతిలో వెళ్లడం ముమ్మాటికీ తప్పుగానే భావించాలి. రెండో సారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా సభలో సొంతం గా కావల్సినంత మెజారిటీ ఉన్నా కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యుల ను చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా లభించ కుండా చేశారు. నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిన కేసీఆర్ చర్యను అంతా ఆక్షేపించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమైంది.

---

# జార్ఖండ్ మాజీ సిఎం శిబూ శిబూసోరెన్ కన్నుమూత



- ఎక్స్ వేదికగా వెల్లడించిన జార్ఖండ్ సిఎం హేమంత్
- సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము,ప్రధాని మోడీ

**రాంచి,ఆగస్ట్4:** ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ (81) కన్నుమూశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ దిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మన ప్రియనేత దిషోమ్ గురూజీ మనల్ని విడిచివెళ్లిపోయారు. నాకు సర్వం కోల్పోయినట్టుగా ఉంది‘ అని ఉద్వేగపూరితంగా రాసుకొచ్చారు. ప్రస్తుతం బిహార్‌లో భాగమైన రామ్‌గఢ్ జిల్లాలో శిబూసోరెన్ జన్మించారు. ఆయన సతీమణి పేరు రూపీ సోరెన్. ఆయనకు నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు హేమంత్, బసంత్, దుర్గా సోరెన్. కుమార్తె పేరు అంజలి. 2009లో దుర్గా సోరెన్ మృతి చెందారు. బసంత్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. సంతాల్ కమ్యూనిటీ-కి చెందిన శిబు సోరెన్... వామపక్ష నేత ఏకే రాయ్, కుర్మి మహతో బినోద్ బిహారీ మహతోతో కలిసి 1972లో ఝార్ఖండ్ ముక్తి మోర్చాను ఏర్పాటు- చేశారు. తర్వాత ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటంలో కీలక నేతగా ఎదిగారు. ఆ పోరాట ఫలితంగా 2000లో ఝార్ఖండ్ రాష్ట్రంగా ఏర్పడింది. 2005లో ఆయన తొలిసారి సీఎం అయ్యారు. ఆయన మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ.. ఒక్కసారి కూడా పూర్తికాలం పదవిని నిర్వహించలేక పోయారు. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. అక్కడా అదే పరిస్థితి. 1974 నాటి కేసు కారణంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. తన మాజీ కార్యదర్శి హత్య కేసులో దోషిగా తేలడంతో మరోసారి కేంద్రమంత్రి పదవిని కోల్పోయారు. ఒక హత్యకేసులో కేంద్రమంత్రి దోషిగా తేలడం అదే తొలిసారి. అయితే దిల్లీ హైకోర్టు తర్వాత ఆయన్ను నిర్దోషిగా తేల్చింది. శిబూ సోరెన్‌కు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఆయన ఎనిమిది సార్లు లోక్‌సభ, రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలియజేశారు. శిబూసోరెన్‌జీ అట్టడుగు స్థాయి నుంచి ప్రజాజీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. గిరిజనులు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం కృషి చేశారు. ఆయన మరణం బాధాకరం. ఇప్పుడు ఆయన కుటు-ంబం, అభిమానుల గురించే నా ఆలోచనంతా. ఇప్పటికే హేమంత్ సోరెన్‌జీతో మాట్లాడాను. ఓం శాంతి అని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.. శిబూ సోరెన్ ఈరోజు ఉదయం 8:56 గంటలకు మరణించినట్లు- ప్రకటించారు. మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న సోరెన్‌కు నెలన్నర క్రితం స్ట్రోక్ వచ్చింది. ఆయన దాదాపు నెల రోజులుగా లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లో ఉన్నారు. వైద్యుల బృందం ఐసీయూలో నిరంతరం ఆయన్ని పర్యవేక్షించింది. కానీ చివరికి ఆయన్ని కాపాడలేకపోయారు.



# గిరిజన హక్కుల కోసం పోరాడిన యోధుడు

- శిబూసోరెన్ మృతికి కెటిఆర్ సంతాపం

**హైదరాబాద్,ఆగస్ట్4:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తనకు తీవ్ర బాధను కలిగించింద న్నారు. శిబు సోరెన్ మరణం కేవలం వ్యక్తిగతంగానే కాకుండా.. న్యాయం, గుర్తింపు, అచంచలమైన నిబద్ధత కలిగిన శకానికి ముగింపు. గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారానికి పోరాడిన యోధుడు సోరెన్ అని చెప్పారు. తెలంగాణ ఉద్యమ గందరగోళ పరిస్థితుల్లో సోరెన్ తమకు అండగా నిలిచారని చెప్పారు. కీలకమైన దశలో తమ ఆందోళనలకు సంఘీభావం తెలపడం మాకు అదనపు బలాన్ని ఇచ్చిందన్నారు. సోరెన్ దార్శనికత, విలువలు ఎప్పటికీ నిలిచి ఉంటాయని, ఆయన కుటుంబ సభ్యులకు ఎక్స్ వేదికగా ప్రగాఢ సంతాపం తెలియజేశారు. 'భారత రాజకీయాల్లో ఒక మహోన్నత వ్యక్తి, గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారం కోసం అవిశ్రాంత పోరాట యోధుడు, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మరణం నాకు తీవ్ర బాధను కలిగించింది. ఆయన మరణం కేవలం వ్యక్తిగత నష్టం కాదు. ఇది న్యాయం, గుర్తింపు, గౌరవం పట్ల అచంచలమైన నిబద్ధతతో ఏర్పడిన ఒక శకానికి ముగింపును సూచిస్తుంది. తెలంగాణ ఉద్యమ గందోరగోళ పరిస్థితుల్లో అరుదైన దృఢ నిశ్చయంతో మాకు తోడుగా నిలిచారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌తో ఆయన సంఘీభావం, తెలంగాణ ఆందోళనకు నైతిక ప్రోత్సాహం కీలకమైన సమయంలో మాకు బలాన్ని ఇచ్చాయి. జార్ఖండ్ కోసం ఇదే మార్గంలో నడిచినందున ఆయన తెలంగాణ ఆత్మను అర్థం చేసుకున్నారు. తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ కుటుంబం తరపున హేమంత్ సోరెన్, వారి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక

---

# ఈ పార్టీల సామాజిక న్యాయం నమ్మొచ్చా

అనాదిగా భారతీయ నిచ్చినమెట్ల కులవ్యవస్థలో బిసి, ఎస్‌సి, ఎస్‌టిలు అట్టడుగులోకి నెట్టబడ్డారు. ఏళ్ల తరబడి సామాజిక వివక్ష, అణచివేతకు గురై ఆత్మగౌరవం లేకుండా జీవించారు. స్వాతంత్ర్యం వచ్చాక కూడా వీరి జీవితాల్లో ఆశించిన మార్పురాలేదు.మెజారిటీగా వీరు ఉన్నప్పటికీ అగ్రకుల ఆధిపత్యమే కొనసాగిన్నది. ఈ దేశ రాజకీయంలో విద్య, ఉద్యోగాలలో, సంపదలో ఇప్పటికీ వెనుకబడడమే దీనికి కారణం. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చాక బిసి, ఎస్‌సి, ఎస్‌టి జీవితాల్లో కొంత మార్పు మొదలైంది. దీంతో ఈ వర్గాలలో పరిమిత విద్య, ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ అవకాశాలు కూడా లభించాయి. ఈ క్రమంలో కొంత చైతన్యం



ప్రారంభమైనది.ఈ చైతన్యం ద్వారా ఆధిపత్య వర్గాలపై ధిక్కార స్వరం ప్రారంభమైనా.. పదవుల కోసం పెదవులు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొత్తంగా 78 ఏళ్ళ స్వాతంత్ర్య భారతదేశంలో అగ్రకులాల కుట్రలకు ఏదో రూపం లో అణగారినవర్గాలు బలైపోయారు. ఓటు బ్యాంకు రాజకీయాల్లో ప్రజల చైతన్యం, పోరాటం, ఆత్మగౌరవం బందీ అయిపోతుంది. ఈక్రమంలో ఉత్తర భారతదేశంలో 1980 దశకంలో కాన్షీరాం బహుజన ఉద్యమంతో బడుగు, బలహీన వర్గాలలో అణచివేతకు వ్యతిరేకంగా విముక్తి పోరాటం మొదలైనది. బుద్ధుడు, పూలే, అంబేద్కర్‌ల సామాజిక, రాజకీయ ఉద్యమం తెర మీదకి వచ్చింది. ఈక్రమంలో బలహీన వర్గాలలో రాజకీయ స్పృహ ప్రారంభమైనది. భారత రాజ్యాంగ హక్కులతో వెనుకబడిన వర్గాలలో బానిసత్వ

# పీలేరు ప్రభుత్వ వైద్యశాలలో పారిశుద్ధ్య కార్మికుల చేత వైద్యం

**రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్యులు**
**విచారణ చర్యలు తీసుకోవాలని ఎన్.ఎస్.యూ.ఐ డిమాండ్**



**పీలేరు:** అన్నమయ్య జిల్లా, పీలేరు ప్రభుత్వ వైద్యశాలలో గత శనివారం ఉదయం పారిశుధ్య కార్మికురాలు వైద్యం చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్టు ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ తెలిపారు. ఈ విషయంపై పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ చంద్రశేఖర్ గారిని వివరణ కోరగా విచారణ జరిపి సంబంధిత వైద్య సిబ్బందిపై చర్యలకు సిఫారసు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ గతంలో అనేకసార్లు ఎన్.ఎస్.యూ.ఐ తరపున పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి నందు జరుగుతున్న ఘటనలను వైద్య శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అదేవిధంగా వారు స్పందించని పక్షంలో హాస్పిటల్ ఆవరణంలో ధర్నా చేసిన సంఘటనలు కూడా గుర్తు చేశారు. ఇన్ని జరిగినా హాస్పిటల్స్ సిబ్బందిలో ఎటువంటి మార్పు రాకపోవడం దురదృష్టకరమని అన్నారు. గత శనివారం పారిశుద్ధ్య కార్మికురాలు రోగికి సెలైన్ ఎక్కించడం లేదా తీయడం రోగి ప్రాణాలతో చలగాటం ఆడటమేనని అన్నారు. పీలేరు ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేసే ప్రతి ఒక్క వైద్యులకు పీలేరు పట్టణంలో వారికంటూ ప్రైవేట్ హాస్పిటల్లు ఉన్నాయని తెలియజేశారు. ఏదైనా ఎమర్జెన్సీ కేసు వచ్చిన ఆ యొక్క వైద్యులకి సిబ్బంది సమాచారం అందిస్తే అప్పటికప్పుడు హాస్పిటల్ కి వచ్చి వైద్యం చేస్తారే గాని అందుబాటులో ఉండరని ఒక ప్రధాన ఆరోపణ అయితే పీలేరు ప్రభుత్వ వైద్యశాలల్లో పనిచేస్తున్నటువంటి డాక్టర్లపై ఉంది. దీనిపై తగు విచారణ జరిపి అటువంటి డాక్టర్లు మరియు సిబ్బంది పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ విషయాలన్నిటిపై జిల్లా వైద్యాధికారి తక్షణం స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విన్నవించుకున్నారు.

# నమ్మకద్రోహం.. బాబు నైజం..!

**కూటమి మేనిఫెస్టో మోసాలను వివరించిన మోహిత్‌రెడ్డి**
**కరోనాలో కాపాడిన చెవిరెడ్డిని కటకటలా పాలు చేశారు**
**కూటమి నేతల చొక్కాలు పట్టుకుని నిలదీస్తామన్న మహిళలు**
**'బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ' కార్యక్రమం విజయవంతం**








**తిరుపతి రూరల్ :** "అమ్మా.. ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలు అన్నీ అమలవుతున్నాయా..? ఆయన చెప్పిన సూపర్ సిక్స్‌లో ఒక్కటైన అమ్మకువందనం అందరికీ అందిందా...? ప్రతినెలా ఆడబిడ్డ నిధి కింద ఇస్తామన్న రూ.1500 లు ప్రతి నెలా ఇస్తున్నారా..? 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు..ఇచ్చారా..? నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చేంత వరకు ప్రతి నెలా రూ.8 వేలు నిరుద్యోగ బృతి కింద ఇస్తామని చెప్పారు.. ఎవ్వరికైనా ఇచ్చారా..? ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు ? అందరికీ వచ్చాయా ? ఉచితంగా బస్సుల్లో ఎక్కడికైనా వెళ్లొచ్చన్నారు.. ? ఆ అవకాశం కల్పించారా ?" అంటూ గత ఎన్నికల్లో చంద్రబాబు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై తిరుమలనగర్ వాసులను చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆరా తీశారు. ప్రజలందరి ముందు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.తిరుపతి రూరల్ మండలం తిరుమలనగర్ పంచాయతీలోని హరితా కాలనీలో సోమవారం 'బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ' రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రావడానికి అడ్డమైన అబద్ధాలు అన్నీ చెప్పారని, అది నిజమన్న విషయం ఈ ఏడాది పాలనలో అర్థమైందని చెప్పడంతో అక్కడి వాసులు అందుకు అంగీకరించారు. చంద్రబాబు వంటి నమ్మకద్రోహి, నయవంచకుడు ఈ ప్రపంచంలోనే లేరన్న విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. జగనన్న అందించే సంక్షేమ పథకాలను అలాగే కొనసాగిస్తానని, అంతకంటే రెండింతలు అదనంగా ఇస్తానన్న చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. కూటమి పార్టీల నేతలు మీ ఇళ్ల వద్దకు వచ్చినపుడు నిగ్గదీసి అడగాలన్నారు. చంద్రబాబుకు ఓట్లు వేసినందుకు తమకు తగిన శాస్తి జరిగిందని కాలనీ వాసులు వాపోయారు. అంతకుముందు స్థానిక పార్టీ నేతలు మాట్లాడుతూ కరోనా వంటి కష్టసమయంలో అందరినీ కాపాడిన చెవిరెడ్డిని అక్రమ కేసుల్లో ఇరికించి కట, కటాలపాలు చేశారన్నారు. చెవిరెడ్డి అక్రమ అరెస్టును అందరూ ఖండించాలన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను, ప్రశ్నించే గొంతులను నులిమేస్తున్నారని ఆరోపించారు. జగనన్న నాయకత్వంలో ఈ కూటమి ప్రభుత్వం కుట్రలను భగ్నం చేసేంత వరకు పోరాడుతామని, అందుకు మీరంతా వెన్నుదన్నుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర బీసీ విభాగం సహాయ కార్యదర్శి చిలమంద మునిక్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షులు మునీశ్వరరెడ్డి, ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ పార్టీ అధ్యక్షులు శివశంకర్‌రాజు, జిల్లాపార్టీ నాయకులు నారాయణరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ప్రచార విభాగం అధ్యక్షులు తుంటి సుధాయాదవ్, మండల క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మల్లెమొగ్గల ఉమాపతి, ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి, వైస్‌ఎంపీపీలు విడుదల మాదవరెడ్డి, యశోదమ్మ, రాష్ట్ర పార్టీ మేధావుల విభాగం కార్యదర్శి అవిలాల లోకనాథరెడ్డి, ఆర్‌టీఐ అధ్యక్షులు మల్లారపు శ్రీ రాములుతో పాటు పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముగ్గురు వచ్చి.. నిట్ట నిలువునా మోసం చేశారు..ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి పేదల పొట్ట కొట్టడానికి ముచ్చటగా ముగ్గురు వచ్చారు.. అధికారంలోకి రావడానికి అడ్డమైన అబద్ధాలు.. ఎన్నెన్నో మాయ మాటలు చెప్పారు.. అన్నీ ఫ్రీగా ఇచ్చేస్తామన్నారు.. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో అందరి కష్టాలు తీర్చేస్తామన్నారు.. అధికారంలోకి వచ్చాక అరచేతిలో వైకుంఠాన్ని చూపించారు.. ఓటు వేసి మోసపోయిన జనం ఎవ్వరిని అడగాలో అర్థంకాని పరిస్థితి. ఎందుకంటే చంద్రబాబును అడిగితే ఆ హామీ నేను ఇవ్వలేదంటారు.. పవన్ కల్యాణ్ అడిగితే నా చేతిలో ఏమీ లేదంటారు.. బీజేపీ వాళ్లను అడుగుదామంటే.. మాకు ఆ ఒక్క రాష్ట్రమే కాదు.. దేశమంతా చూసుకోవాలి అంటారు.. ఇదీ మన పరిస్థితి.. అవునా.. కాదా..? అని వైఎస్ఆర్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ విభాగం అధ్యక్షులు బత్తల గోపీ ప్రజలను ప్రశ్నించడంతో సభలో పెద్ద ఎత్తున నవ్వులు విరిశాయి.

# పులివెందుల జడ్పిటిసి తుమ్మల హేమంత్ రెడ్డి ను గెలిపిద్దాం


**రాష్ట్ర బీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం**






**పులివెందుల ఆగస్టు 04:** సోమవారం మధ్యాహ్నం 1 గంటకు పులివెందుల మండల పరిధిలోని అచ్చవెల్లి గ్రామం గంగమ్మ గుడి లో పూజలు అనంతరం మన పార్టీ అభ్యర్థి తుమ్మల హేమంత్ రెడ్డి జడ్పిటిసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం ప్రారంభం ఈ ప్రచార కార్యక్రమంలో మన పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి , ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో రాయచోటి నుంచి వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. కౌన్సిలర్లు ఈశ్వర్ ప్రసాద్. జానం రవీంద్ర యాదవ్. రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రమేష్. స్కూల్ పేరెంట్స్ కమిటీ మాజీ చైర్మన్ సురేష్ కుమార్ రెడ్డి.పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరూ ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యా స్వేచ్ఛను హరించి, పాఠశాలలను జైళ్లుగా మార్చే నిరంకుశ ఉత్తర్వులను రద్దు చేయాలి విద్యార్థి సంఘాల గొంతు నులిమే కుట్రలను వ్యతిరేకించండి






**అనంతపురం ప్రతినిధి 04** కణేకల్ మండలంలో పీ.డీ.ఎస్.యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా మండలి ఆగస్టు 1వ తేదీన జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం తల్లిదండ్రులు మరియు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు మినహాయిస్తే ఇతర వ్యక్తులు,సంస్థలు పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించడం, తరగతి గదుల్లోకి వెళ్లడం, విద్యార్థులతో సంభాషించడం నిషేధించబడింది. ఈ ఉత్తర్వులు విద్యార్థులు, ఉపాధ్యాయుల స్వేచ్ఛను, ప్రజాస్వామ్య హక్కులను హరించి, పాఠశాలలను జైళ్లుగా మార్చేలా ఉన్నాయి. అంతేకాక ఈ ఉత్తర్వులు విద్యార్థి సంఘాలను నియంత్రించడం, వాటి గొంతును అణచివేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. కనుక ఈ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యూ డిమాండ్ చేస్తోందిగతంలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించే ప్రయత్నాలు జరిగాయి. 2002లో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు తెలుగు దేశం పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం తెలుగు విద్యార్థి పరిషత్‌ను రద్దు చేశారు. అయితే 2004లో ప్రతిపక్షంలోకి వచ్చిన వెంటనే తెలుగు నాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ (టీఎన్ఎస్ఎఫ్)ను ప్రారంభించారు. ఇప్పుడు మళ్లీ రాజకీయ పార్టీలకు ప్రవేశం లేదు" అనే పేరుతో విద్యార్థి సంఘాలను నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విలీనం పేరుతో అనేక ప్రాథమిక పాఠశాలలను అన్యాయంగా మూసివేస్తున్నారుచాలా ప్రభుత్వ పాఠశాలలు సరైన భవనాలు, ఆటస్థలాలు కాంపౌండ్ గోడలు తగిన సంఖ్యలో ఉపాధ్యాయులు కనీస సౌకర్యాలు లేక సంక్షోభంలో ఉన్నాయి. అదే సమయంలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఆటస్థలం, గాలి, వెలుతురు లేని ఇరుకైన భవనాల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా లేదా అనుమతులతో నడుస్తూ యూనిఫామ్‌లు షూలు, ఐడీ కార్డులు, పుస్తకాల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి. శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం వంటి ఈ పాఠశాలలు కూటమి ప్రభుత్వ నాయకుల పరోక్ష నియంత్రణలో ఉంటూ, విద్యను వ్యాపారంగా మార్చి, అధిక ధరలకు పుస్తకాలు అమ్మడం,ఫీజుల దోపిడీని కొనసాగిస్తు న్నాయి.విద్యార్థి సంఘాలు ఈ అన్యాయాలను ప్రశ్నించడం, సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేపట్టడం ప్రభుత్వానికి సహించరానిదిగా మారింది.ఈ ఉత్తర్వుల ద్వారా విద్యార్థి సంఘాలను అణచివేసి ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాల దోపిడీ కి, విద్యాధికారుల ఇష్టారాజ్యానికి అడ్డులేకుండా చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.అలాగే విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏదైనా సమస్యపై ఫిర్యాదు లేదా వినతి సమర్పించాలన్నా, ఇతర సంస్థలతో కలిసి చేయకూడదని ప్రభుత్వం నిర్దేశిస్తోంది. విద్యార్థుల సమస్యలపై లేదా విద్యాధికారుల అవినీతి, అన్యాయా లను వ్యక్తిగతంగా ప్రశ్నించే లేదా ఫిర్యాదు చేసే పరిస్థితి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉండదు. విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల జోక్యం లేకుండా సమస్యలు బయటకు రావడం, పరి ష్కారం కావడం దాదాపు అసాధ్యం. ఈ ఉత్తర్వులతో పాఠశాల లు జైళ్లుగా, విద్యార్థులు ఖైదీలుగా మారే ప్రమాదం ఉంది విద్యార్థి సంఘాలు విద్యారంగంలోని సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల హక్కుల కోసం పోరాడటమే కాకుండా, విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయి. అవి నాయకత్వ లక్షణాలను, సామాజిక అవగాహనను, హక్కులు మరియు బాధ్యతలను నేర్పిస్తాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వ చర్యల వెనుక విద్యార్థి సంఘాలను అణచివేయడం ద్వారా ప్రశ్నించే, పోరాడే శక్తులను నిలువరించాలని, విద్యార్థులలో సామాజిక చైతన్యం లేకుండా చేయాలనే రాజకీయ ఉద్దేశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధమైనవి. ప్రభుత్వ నియంతృత్వ, నిరంకుశత్వ ధోరణిని ప్రతిబింబి స్తున్నాయి.విద్యార్థుల స్వేచ్ఛను, పాఠశాలల భవిష్యత్తును, ప్రజాస్వామ్య హక్కులను కాలరాచివేసే ఈ నిరంకుశ ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని పీ.డీ.ఎస్.యూ డిమాండ్ చేస్తోంది.ఈ కార్యక్రమం లో పీడీ ఎస్ యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్, కణేకల్ మండలం అధ్యక్షులు మహీంద్రా, వంశీ, హితేష్, వన్నూరుస్వామి,తదితరులు పాల్గొన్నారు,

## నార్పల మండల తాసిల్దార్ ని మరియు ఎం పి డి ఓ మమతా దేవి ని మరియు నార్పల స్థానిక సెక్రెటరీ ని కలిసి వినతి పత్రాలు అందజేసిన జై భీమ్ రామాంజినేయులు



**అనంతపురం ప్రతినిధి:04** బి ఎస్ వ్యవస్థాపకులు మరియు భారతీయ భీమ్ సేన కమిటీ మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆ రాజు ఆధ్వర్యంలో ఈరోజు అనగా 4 తేదీన సోమవారం నార్పల పట్టణం నందు సర్వేనెంబర్ 197/2 లెటర్ నందు దాదాపు 15 సంవత్సరాల క్రితం ప్రభుత్వం వారు ఇంద్రమ్మ కాలనీ ఏర్పాటు చేసి ఇంటి పట్టాలు మంజూరు చేశారు కానీ నేటికీ ఆ నిరుపేద కుటుంబాలకి ఇండ్లు మంజూరు చేయలేదు అదేవిధంగా ఆ నిరుపేద కుటుంబాల వారు అక్కడే ఉండి చిన్న చిన్న రేకుల షెడ్డులు మరియు కొంతమంది సొంత నిధులతో ఇండ్లు నిర్మించుకున్నారు. అయితే అక్కడ దాదాపు 450 కుటుంబాలు దాకా నివసిస్తున్నారు వారికి మౌలిక వసతులు కల్పించాలని 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నేటికీ చీకట్లో జీవిస్తున్నారని ఈ పేద వర్గాలు ఇంటి గుప్తాలు కూడా కడుతున్నారు కావున ఉన్నతాధికారులు స్పందించి ఈ నిరుపేద కుటుంబాల వారిని కరెంటు త్రాగునీరు సిమెంట్ రోడ్లు డ్రైనేజీ మరియు చిన్నపిల్లలకి అంగన్వాడి కేంద్రం ప్రాథమిక వేదశాల కల్పించాలని విన్నపత్రాలు ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ అధ్యక్షులు గండి ఓబుళపతి. జిల్లా యూత్ ప్రెసిడెంట్ మంచాల రాజు. జై భీమ్ సురేష్. శ్రీకాంత్ కాలనీ నివాసులు రజియా గౌస్ లక్ష్మి సరస్వతి నరసమ్మ మౌనిక లత తదితరులు పాల్గొన్నారు.

## అంగళ్ళు కుమ్మరి కుటీర పరిశ్రమ లో హస్తకళల చైర్మెన్ డా:పసుపులేటి హరిప్రసాద్




**మదనపల్లి ప్రతినిధి 4:** జనసేన పార్టీ పి ఏ సిసభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు మరియు హస్త కలల ఛైర్మెన్ అయిన డా :పసుపులేటి హరి ప్రసాద్ అంగళ్ళు లోని కుమ్మరి కుటీర పరిశ్రమ లో హస్తకళలు గురించి మాట్లాడుతూ. పోటరీకి సంబంధించిన వాళ్ళకి ఎటువంటి సమస్యలు ఆన్న ఖచ్చితముగా చేద్దాం అన్నారు.అదేవిధముగా వాళ్ళ వస్తువులను తిలకించారు.వాళ్ళ సమస్యలు తెలుసుకున్నారు.అన్ని క్లియర్ చేస్తాము అన్నారు.తంబళ్లపల్లె జనసేన ఇన్చార్జి పోతుల సాయినాథ్ మాట్లాడుతూ మీకు ఎటువంటి సమస్యలు ఉన్నా.మా దృష్టికి తీసుకుని వస్తే చైర్మన్ తో మాట్లాడి క్లియర్ చేస్తాము అన్నారు.ఎక్సపోర్ట్ కానీ.టాక్స్ బెనిఫిట్ కానీ బెనిఫిట్ ఇచ్చెకి ట్రీ చేస్తాము అన్నారు.చివరిగా జనసేన నాయకులు శెట్టి రాజేష్ మాట్లాడుతూ.హస్త కళలు అంతరించి పోకుండా కాపాడవలసిన బాధ్యత మన మీద ఉంది అని.మీకు ఎటువంటి సమస్యలు ఆన్న దానికి సంబంధించిన డిపార్ట్మెంట్స్ తో మాట్లాడి..ప్రాబ్లమ్స్ క్లియర్ చేసి అభివృద్ధి చేస్తాము అని.ఇంకా ఏమైనా మీ సమస్యలు ఉంటే హస్తకళల ఛైర్మెన్ తో మాట్లాడి పరిస్కరిస్తము అన్నారు.

## నయారా పెట్రోల్ బంక్ లో నయా దందా...

**యజమాని జేబులు నింపడానికి వినియోగదారులకు కుచ్చుటోపి.....**
**నా పేరు వెన్నపూస రవీంద్ర రెడ్డి నీకు ఇష్టం వచ్చింది చేసుకో, ఇష్టం వచ్చింది రాసుకో...**




**అనంతపురం ఆగస్టు 4..7.. 2025:** ధన దాహంతో వినియోగదారులను నిలువునా ముంచుతూ జోబులు నింపుకుంటు న్నాడు ఓ పెట్రోల్ బంకు యజమాని. ఇదేంటని ప్రశ్నించిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ ఏం చేసుకుంటావో చేసుకో ఏం రాసుకుంటావో రాసుకో అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే అనంతపురం నగర శివారులోని వడియం పేట గ్రామానికి సమీపంలో గల కేశవరెడ్డి స్కూల్ కి ఆనుకొని ఉన్న నయారా పెట్రోల్ బంక్ లో ఒక వినియోగదారుడు తన వాహనానికి డీజిల్ కొట్టించడానికి వెళ్లి 600 రూపాయల డీజిల్ కొట్టాలని 600 రూపాయలు ఫోన్ పే ద్వారా పంపించగా, పంపు బాయ్ 600కి డీజిల్ మిషన్ లో ఫిక్స్ చేసి సదర్ వాహనంలోకి డీజిల్ వేస్తూ ఉండగా 571 దగ్గర ఆగిపోవడం జరిగింది అది గమనించిన వాహనదారుడు పంపు బాయ్ ని ప్రశ్నించగా అతను అంతే అన్నా అంటూ సర్ది చెప్పబోగా వినియోగదారుడు పంపు బాయ్ అని గట్టిగా మందలించి, వాహనదారుడు 571 తర్వాత కంటిన్యూ చేసి డీజిల్ కొట్టమని చెప్పగా, మిషన్ రన్ అవుతున్న కూడా అందులోంచి డీజిల్ రాకపోవడం గమనించిన వినియోగదారుడు అతనిపై ఆగ్రహం వ్యక్తం చేయగా ఆ పంపు బాయ్ సంబంధిత మేనేజర్ నెంబరు ఇవ్వమని కోరి వారికి కాల్ చేయగా మిషన్ ప్రాబ్లం ఉంటే ఎవరేం చేస్తారంటూ చాలా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడంటూ వినియోగదారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఒకవేళ నిజంగానే డీజిల్ మిషన్ ప్రాబ్లం ఉంటే డీజిల్ వేయకుండా సంబంధిత సూచికలను అమర్చి అందులో ఉండే సాంకేతిక లోపాన్ని క్లియర్ చేసి తర్వాత వినియోగదారులకు డీజిల్ అమ్మకాలు చేయాలని సదరు వినియోగదారుడు యాజమాన్యంతో చెప్పగా వారు నీ డబ్బు నీకు వెనక్కి ఇచ్చేస్తాం వెళ్లిపోవాలి అంటూ వినియోగదారుడిపై మండిపడినట్టు వారు తెలియజేస్తున్నారు. తమ లాభాపేక్ష కోసం కంపెనీల నుంచి వచ్చే లాభాలు చాలక వినియోగదారులను నిలువునా ముంచుతూ తమ కడుపు నింపుకుంటున్నారని, ఒక వాహనం మీద కేవలం 600 రూపాయల డీజిల్ కే దాదాపుగా 30 రూపాయలు మోసం చేసి సంపాదిస్తే ఒక రోజులో ఎన్ని వందల వాహనాల నుంచి ఎంత మొత్తంలో దోచుకోవడం జరుగుతుందో ఈ లెక్కన నెలకి వారి దోపిడీ ఎన్ని లక్షలలో ఉందో వినియోగదారులకు ఎంత అన్యాయం జరుగుతుందో అని స్థానికులు కూడా సంబంధిత పెట్రోల్ బంక్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక పెట్రోల్ బంక్ నిర్వహణలో ఉండవలసిన కనీస వసతులు కూడా ఈ పెట్రోల్ బంకులో లేకపోవడం గమనించవలసిన విషయం. ఇలాంటివి చూస్తుంటే ఎవరేమైపోతేనేం వారికి లాభాపేక్షన మాత్రమే ముఖ్యం అనే విధంగా యాజమాన్యం వ్యవహరిస్తూ వినియోగదారులను నిలువెత్తున ముంచుతూ తమ దోపిడీని కొనసాగించడానికి వెనుకాడదన్నట్టు కనిపిస్తోందని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంపై సదరు పెట్రోల్ బంకు యాజమాన్యానికి కాల్ చేసి పెట్రోల్ బంకులో జరిగిన సమస్యను ఓ పత్రిక విలేఖరి వివరించగా సదరు యజమాని అవును జరిగింది అయితే ఇప్పుడు ఏం చేస్తారు, నా పేరు వెన్నపూస రవీంద్రారెడ్డి, మీకు ఇష్టం వచ్చింది చేసుకోండి, ఇష్టం వచ్చింది రాసుకోండి అంటూ ధీమాగా మాట్లాడిన విషయం చూస్తుంటే అతనికి ఉన్న పలుకుబడితో ఎంతటి దారుణానికైనా తెగించే విధంగా ఉన్నాడన్న విషయం కళ్ళకి కట్టినట్టు కనిపిస్తోంది. ఇలాంటి పెట్రోల్ బంకుల వల్ల ఇంకెందరు వినియోగదారులు మోసపోవాలో అంటూ స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పెట్రోల్ బంక్ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకొని వినియోగదారులకు ప్రజలకు తగిన న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

# అన్నదాతల కళ్ళలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ ఉద్దేశం



**నార్పల 4..8..2025:**కూటమి ప్రభుత్వం యొక్క ఎన్నికల హామీల .సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా నవ్యంధ్రప్రదేశ్ సృష్టి కర్త మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు రైతుల శ్రేయస్సు కోసం ప్రకటించిన "అన్నదాత-సుఖీభవ" పథకం ద్వారా ఏడాదికి రూ.20,000/- లు పెట్టుబడి నిధిగా ఇవ్వనున్నారు. అందులో భాగంగా మొదటి విడత రూ. 7,000/- లను రైతుల ఖాతాల్లోకి కూటమి ప్రభుత్వం చేసింది 43,300 మంది రైతులకు 29 కోట్ల 52 లక్షల రూపాయల మొత్తాన్ని జమ చేయడం జరిగింది.

# అడ్డతీగల: గెస్ట్ టీచర్స్ నియామకానికి ఇంటర్వ్యూలు



**అల్లూరి జిల్లా :04:**రంపచోడవరం,చింతూరు డివిజన్లోని ఏకలవ్య పాఠశాలలో గెస్ట్ టీచర్స్ వాకిన్ ఇంటర్వ్యూలకు ఏర్పాటు చేశామని నియామిక కన్వీనర్ శంకర్ ప్రసాద్ ఆదివారం తెలిపారు. మొత్తం 10 పీజీ టీచర్స్, వార్డెన్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఇంటర్వ్యూలు రంపచోడవరం అడ్డతీగల, రాజవొమ్మంగి,వై రామవరం, చింతూర్,మారేడిమిల్లి ఏకలవ్య పాఠశాలలో ఈనెల 5వ తేదీ నుండి 12 వరకు నిర్వహిస్తామని, వివరాలకు ఆ పాఠశాలలను సంప్రదించాలన్నారు.

# స్పందించిన విద్యుత్ అధికారులు



**ఇల్లూరు ఆగస్టు 4..8..2025** : గార్లదిన్నె మండల పరిధిలోని ఇల్లూరు గ్రామంలో నిన్నటి రోజున ట్రాన్స్ఫారంలో న్యూట్రల్ వైరు ఫెయిల్ కావడం వల్ల షార్ట్ షూట్ జరిగింది షార్ట్ కట్ వల్ల ఎవరికీ ఎటువంటి ప్రమాదం లేదు. విషయం తెలుసుకున్న లైన్మెన్ దేవా వెంటనే స్పందించి ట్రాన్స్ఫార్మర్ కు మరమ్మతు చేసి షార్ట్ సర్క్యూట్ జరగకుండా భూమిలోనికి అర్త్ ఇచ్చి సమస్యను పరిష్కరించి కరెంట్ షాక్ ప్రమాదాలు,షార్ట్ సర్క్యూట్ జరగకుండా నివారించారు.

## అంగన్వాడి వర్కర్లుకు ఇచ్చిన సెల్ ఫోన్లు పనిచేయటం లేదని సిబ్బంది తిరిగి ప్రభుత్వానికి అప్పజెప్పిన అంగన్వాడి సిబ్బంది.






**ఏలూరు జిల్లా 4:** ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు చింతలపూడి ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద చింతలపూడి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ అందరూ ఇన్చార్జి సిడిపిఓ కి పనిచేయని ఫోన్ లు అన్ని అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు టి. మాణిక్యం, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సరోజినీ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పోషణ ట్రాకర్, బాల సంజీవని, యాప్ అమలకు ఫోను సపోర్ట్ చేయడం లేదని లబ్ధిదారులకు ఫోటో క్యాప్చర్ ఓటిపి, ఎఫ్ ఆర్ ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధనను అమలు చేయటానికి అంగన్వాడీ వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సరుకులు అన్నీ ఒకసారి గా రావడం లేదని, నెట్ సిగ్నల్ లేకపోవడం వలన, సర్వర్లు పని చేయకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నామని, కావున అన్ని యాప్లు కలిపి ఒక యాప్ గా మార్పు చేయాలని, ఎఫ్ ఆర్ ఎస్, ఇన్, అవుటు రద్దు చేయాలని, సెంటర్ నిర్వహణకు ట్యాబ్లు, 5,జి నెట్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి సరళ దేవి, నాయకత్వంలో సెక్టార్ నాయకులు, వర్కర్లు పాల్గొన్నారు.

## ఫాతిమాపురం రోడ్డులో నాటు సారా మోటార్ సైకిల్ సాధనం చేసుకున్న చింతలపూడి ఎక్సైజ్ అధికారులు



**ఏలూరు జిల్లా 4:** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ,ఏలూరు బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ మరియుఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు శ్రీ. కె.వి. ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ మరియుఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు శ్రీ. ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చింతలపూడి మండలం ఫాతిమాపురం అడ్డరోడ్డు దగ్గర ఎక్సైజ్ నేరములు కొరకు వాహన తనిఖీలు నిర్వహించగా గుంజి బుల్లిబాబు కు సంబంధించిన (02) లీటర్ల నాటు సారాయిని మరియు మోటార్ సైకిల్ ను స్వాధీనపరచుకుని ఆ వ్యక్తి ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినారు. అలాగే ఆ వ్యక్తి కి నాటు సారాయి సరఫరా చేసే బట్టువారిగూడెం గ్రామానికి చెందిన తాల్లూరి వీర వెంకయ్య అను వ్యక్తి పై పరారి కేసు నమోదు చేయడమైనది! అలాగే చింతలపూడి మండలం నామవ రం గ్రామానికి చెందిన భూక్యా సరోజినీ అను మహిళ వద్ద (01) లీటరు నాటు సారాయినిస్వాదినపరచుకుని ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనది!ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ. జె.జగ్గారావు లు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి. ఐ అయిన పి.అశోక్ తెలిపినారు!

## శింగనమల మండల కేంద్రం లో ఎస్ ఎఫ్ ఐ 33వ జిల్లా ప్లీనరీ సమావేశాలు



**అనంతపురం 04:**సింగనమల మండల కేంద్రంలో ఘనంగా ఎస్ఎఫ్ఐ 33వ జిల్లా ప్లీనరీ సమావేశాలు సింగనమల మండలం కేంద్రంలో ఘనంగా ఎస్ఎఫ్ఐ 33వ జిల్లా కేంద్ర సమావేశాలు జరిగాయని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్యప్రకాష్ తెలిపారు. ప్రధానంగా సింగనమల మండల కేంద్రంలో ఉన్నటువంటి జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూపులో ఏర్పాటు చేయాలని, సింగనమల నియోజకవర్గం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రహరీ గోడలు సరిగ్గా లేని పాఠశాలకు ప్రహరీ గోడలు నిర్మించాలని మొత్తంగా సింగనమల నియోజకవర్గం లో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# దళితుల స్మశాన వాటిక కబ్జా చేస్తున్నారు

## ఆర్డీఓను కలసిన జే ఏ సి సాకే హరి

**అనంతపురం 04:**పెనుకొండదళితులకు చెందిన స్మశాన వాటికను దౌర్జన్యంగా ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జే ఏ సీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. సోమవారం పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్ ను దళిత బాధితులతో కలసి స్మశాన వాటిక కాపాడాలని సాకే హరి వినతి పత్రం అందజేశారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ. సోమందేపల్లి మండలం మాగేచెరువు గ్రామంలో సర్వే నం 190-6లో 4,36సెంట్లు భూమి అనేక ఏళ్ల క్రితం దళితుల స్మశాన వాటికగా ఉందన్నారు. దీనిని కబ్జా చేయాలని దౌర్జన్యంగా కొంత మంది ఆక్రమించు కోవాలని



ఏకంగా జేసిబీలతో చెట్లు పీకడానికి వచ్చారని దళితులు అడ్డుపోతే బెదిరిస్తున్నారన్నారు.వీరికి తాహాశీల్దార్ వంత పాడటం సరి కాదన్నారు.పైగా బీసీలకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వడానికి ఉత్సాహంగా ఉండడం అన్యాయమన్నారు. సెంటు భూమిలేని దళితులు తాహాశీల్దార్ కి కనిపించలేదని ప్రశ్నించారు. దళితుల స్మశాన వాటికను ఎవరు కబ్జా చేయాలని చూసినా చూస్తూ ఊరుకోమన్నారు.శ్రీ సత్య సాయి జిల్లాలో ఇప్పటికే ఆక్రమణలకు గురైన ఇల్లు స్థలాలు వ్యవసాయ భూములు స్మశాన వాటికలను కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు.కార్యక్రమంలో మాల మహానాడు సుగమంచి శ్రీనివాసులు.దళిత సమాఖ్య నారాయణ.ఎమ్మెస్ ఎఫ్ రవికుమార్.గోపాలకృష్ణ శశి కుమార్. అనిల్. రామకృష్ణ .గ్రామస్తులు నరసింహులు. నాగప్ప.గోపాల్. గంగప్ప. శ్రీరాములు.మంజునాథ్.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు వినతిపత్రం అందచేసిన ఏ పి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు

**అనంతపురం 04:**జర్నలిస్టుల ప్రధాన సమస్యలను విన్నమించిన జర్నలిస్టులుజర్నలిస్టులకు పెన్షన్ పథకం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏపీలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలంటూ.ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేస్తోంది. జర్నలిస్టు డిమాండ్స్ డేను పురస్కరించుకుని అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు రెండు జిల్లాల కలెక్టర్లను కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల్ని, వివరించారు.అనంతపురంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు షఫీ,ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు ఆధ్వర్యంలో ఇన్ ఛార్జి కలెక్టర్ శివనారాయణ శర్మను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేపటి రామాంజినేయులు మాట్లాడుతూ జర్నలిస్టుల ఆరోగ్యబీమా కొనసాగిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేశారు. అలాగే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలన్నారు. జర్నలిస్టుల ఇంటిస్థలాల కేటాయింపుతో పాటు జర్నలిస్టుల ఉద్యోగ భద్రత,, ఇతర సదుపాయాలపై మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. బీహార్ తరహాలో మనరాష్ట్రంలోని జర్నలిస్టులకు 15వేల పెన్షన్ పథకాన్ని అమలు చేయడంతో పాటు సమాచార శాఖను బలోపేతం చేయాలన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పూర్తైనా ఇప్పటి వరకు అక్రిడిటేషన్లు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. 6వ తేదిన జరగబోయే క్యాబినెట్ సమావేశంలో ఈ అంశాలన్నింటినీ చర్చించి.న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు.ఈ



కార్యక్రమంలో ఏ పి డబ్ల్యూ జే ఎఫ్ నాయకులు జయప్రకాష్, డాక్టర్ సూర్య, వేణుగోపాల్, విజయ్ కుమార్, సుధాకర్, బస్సీలాల్, కేశవ, దాదాపీర్ , రాజారెడ్డి, పవన్, శింగనమల ప్రసాద్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సర్వేజనా హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న సిపర్స్ సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు పరిష్కరించండి

**అనంతపురం 04:**జిల్లా కలెక్టర్ సర్వజన హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న సీపర్స్ సెక్యూరిటీ గార్డు సమస్యలను పరిష్కరించండిప్రజా సమస్యల వేదికలో సర్వజన హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న సి పర్సు సెక్యూరిటీ గార్డ్ సమస్యల పైన జెసి కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగినది సిఐటియు పట్టణ అధ్యక్షులు వెంకటనారాయణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు మాట్లాడుతూ సర్వజన హాస్పిటల్ లో సీపర్స్ కు సెక్యూరిటీ గార్డ్ కు మూడు నెలలుగా బకాయి వేతనాలు ఇవ్వలేదని ఈపీఎఫ్ ఈఎస్ఐ కూడా అమలు చేయలేని పరిస్థితిలో ఈరోజు కాంట్రాక్ట్ వ్యవస్థ కొనసాగుతుందని పని భారంతో మహిళలను అనేక ఇబ్బందులు గురి చేస్తూ లినలుగురు చేసే చోట ఒకరితో ఎట్టి చాకిరి చేయించడం సరికాదు అంటూ కార్మికుల సంఖ్యను పెంచకుండా ఉన్న కార్మికులతోనే మహిళలు అనే ఆలోచన లేకుండా గవర్నమెంట్ హాస్పిటల్ కి పెయింటింగ్ కొట్టించడం వాటర్ ట్యాంక్ క్లీన్ చేయించడం కంపచెట్లు కుట్టించడం ఇతర అనేక పనులు చేయించుకుంటూ జీతం కూడా ఇవ్వకుండా అర్ధాకులతో కార్మికుల ఇబ్బందులు గురి చేయడంజిల్లా కలెక్టర్ సూపర్నెంట్ ఆలోచన చేయాలని కనీసం కార్మికులకు డ్రెస్ కోడు ఐడి కార్డులు ఇవ్వకపోవడం లేబర్ కోర్టు ప్రకారంగా పెరిగిన ధరలకు అనుకూలంగా 18/500 రూపాయలు వేతనం అమలు చేయాలని మహిళల పైన మేనేజర్ల దాడి తగ్గించాలని మహిళలను భావన లేకుండా అసభ్య పదాలను కూడా వాడటం సరైన పద్ధతి కాదంటూఇప్పటికే సర్వజన హాస్పిటల్లో ప్రజలు అనేక ఇబ్బందులతోనూ జబ్బులతోనూ వస్తున్న ప్రజల కు అనేక సేవలందిస్తున్నకార్మికుల సమస్యలు పరిష్కరించడం కాకుండా కార్మికులందరినీ సమస్యలు అడిగితే పనిలోంటి తీసేస్తాం జీతాలు కట్ చేస్తాం అనే పద్ధతిలో మేనేజర్లు కార్మికులపై విరుచుకు పడుతున్నారనిఇప్పటికైనా మా సమస్యలు పరిష్కారం కాకపోతే ఇలాగనే ఆగస్టు 15 వ తారీఖు నుంచి కార్మికుల సమస్యల పైన ఆందోళన పోరాటాలు చేపడుతామని జేసీ కలెక్టర్ కి వినత పత్రం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నమెంట్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు నల్లమ్మ, నాగలక్ష్మి, కమిటీ సభ్యులు ఉమాదేవి





భాను శేఖర్ జుబేదా బేగం రేఖ మల్లికా ఓబులమ్మ, పద్మావతి రుక్మి బాయ్ సుజాత, తదితరులు పాల్గొనడం జరిగినది

# యాడికి మండల కేంద్రంలో హైస్కూలు, ప్రభుత్వ కార్యాలయాలు తనిఖీ చేసిన తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి.అష్మిత్ రెడ్డి

**తాడిపత్రి 04:**సోమవారంమండల కేంద్రమైన యాడికి లో జడ్పీ హైస్కూల్ నందు తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాల ఆవరణమంతా కలియతిరిగి, విద్యార్థినీ విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయ అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని, కొన్ని మరుగుదొడ్లకు డోర్లు సరిగా లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాల ఆవరణము నందు మధ్యాహ్న భోజనం పథకాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏజెన్సీ వారికి తెలియజేశారు, అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి, ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు సరైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే వైద్యులు చెప్పాలని ఎమ్మెల్యే వైద్యులను





కోరారు. కమలపాడు రోడ్డులోని ముస్లిం షాది ఖానా, సంత మార్కెట్లోని కళ్యాణ మండపమును పరిశీలించి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. సోమవారం కావడంతో మార్కెట్ వచ్చిన వారితో శాసనసభ్యులు వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. మెయిన్ రోడ్ నుండి సంత మార్కెట్ కు వెళ్లే దారి అంతా బురదమయం కావడంతో సి.సి. రోడ్డుకు తగిన నిధులు విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**ఏలూరు జిల్లా 4:**వ్యవసాయ కార్మిక సంఘం కరపత్రాలు ఆవిష్కరణ.వ్యవసాయ రంగంలో రైతులతో పాటు వ్యవసాయ కార్మికులు జోడెడ్లులాంటి వారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ అన్నారు. సోమవారం నాడు లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం లో సివిల్ సప్లై గోడౌన్ వద్ద వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా క్లాసుల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు ఆగస్టు 10,11,12 తేదీల్లో లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో జరుగుతున్నాయని తెలిపారు. వ్యవసాయ కార్మికులు వ్యవసాయ రంగంలో సంపద సృష్టించడంలో కీలకపాత్ర పోషిస్తున్న సంగతి అందరికి తెలిసిందే అన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికుల శ్రమవల్లే సామాన్యుని నుండి దేశప్రధాని వరకూ ఐదువేళ్ళు నోట్లోకి వెళ్తున్నాయని తెలిపారు. వారి సమస్యలపై నిరంతరం పనిచేసే సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ధర్మాజీగూడెంలో ఆగస్టు 10,11,12తేదీల్లో



జరగనున్నాయని. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు వివిధ సంస్థల విద్యావేత్తలు, మేధావులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఉపాధి హామీ చట్టం అమలులో సంఘం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. భూమి,ఇళ్ల స్థలాల సమస్యలపై ఇప్పటికే పేదలు,దళితులు,గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలపై ఈ తరగతులలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోకో, కొబ్బరి, పామాయిల్, మొక్కజొన్న పండిస్తున్న రైతులు, కౌలు రైతులు యొక్క సమస్యలపై వ్యవసాయ కార్మికుల యొక్క కూలిరేట్ల సమస్యలపై ఈ తరగతులలో చర్చించడం జరుగుతుందన్నారు.ఈ తరగతులకు జిల్లా వ్యాప్తంగా 150 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఉద్యోగ, కార్మిక, రైతాంగ పోరాటాలు, భూపోరాటాలు, కూలి పోరాటాలు మెట్ట, ఏజెన్సీల్లో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు పేదలు, గిరిజనులకు వ్యవసాయ కార్మిక సంఘం అండతో పంపిణీ జరిగిందని తెలిపారు. నేటికి ఈ పోరాటాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ రాజకీయ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ తరగతులు జయప్రదానికి మండలంలో ఉన్న విద్యావేత్తలు, మేధావులు, ఉద్యోగులు, కార్మికులు, రైతాంగం, వ్యాపారవేత్తలు అందరూ ఆదరించాలని ఈ క్లాసులో జయప్రదానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు తామా ముత్యాలమ్మ, అశోక్, రాజశేఖర్ రాంబాబు,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం, ఆగస్టు 05, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 10

## నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా నిర్వహించిన బోనాల ఉత్సవాలు




**పటాన్ చేరు :** పటాన్ చేరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి రెడ్డి గారు, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి ,బాబ్జీ,లచిరాం నాయక్,పావని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇంద్ర రెడ్డి,సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.ప్రజలతో భక్తి శ్రద్ధలతో జరిగిన ఈ ఉత్సవం ఘనంగా సాగింది.

## ఏలూరులో జర్నలిస్టు డిమాండ్స్ డే



**ఏలూరు జిల్లా** : సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏలూరు జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు sd జబీర్, వైవీహెచ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు సోదరులు ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ ఏలూరు వారికి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మీ సమస్యలను తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఏలూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వి తెలిపారు. ఈ కార్యక్రమంలో , జిల్లా ఉపాధ్యక్షులు కే సోమశేఖర్, సీనియర్ నాయకులు ఎస్ కే బాబ్జి, మిల్లన్ ప్రతాప్, జర్నలిస్టులు జయరాం,సజ్జ ,సిహెచ్ ప్రతాప్,నాగేశ్వరరావు ఎస్.కె అఖిల్, శరత్ బాబు,కళ్యాణ్, సత్యనారాయణ ,శ్రీనివాస్,సతీష్, సిహెచ్ శ్రీనివాస్,సన్నీ, మౌనిక, నవీన్, కే ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పుట్లూరు అన్నదాన కార్యక్రమం



**పుట్లూరు ఆగస్టు 4/08/2025:** పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 94వ సోమవారం అన్న ప్రసాద కార్యక్రమం మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 94వ సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ఈ గుడిని అభివృద్ధి చేయడానికి జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్. ఓబులేసు, ఎం.వీ సుబ్బయ్య, మూలి హరినాథ్ రెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఈ కార్యక్రమంలో భాగం కావడం జరిగినది.

## పుట్లూరు మండల కేంద్రంలో 94 వ సోమవారం అన్నదానం కార్యక్రమం




**అనంతపురం ప్రతినిధి 04** పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 94వ సోమవారం అన్న ప్రసాద కార్యక్రమం మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 94వ సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ఈ గుడిని అభివృద్ధి చేయడానికి జరుగుతున్నదని ఈ కార్యక్రమంలో దాతలు ఆర్. ఓబులేసు, ఎం వి సుబ్బయ్య, మూలి హరినాథ్ రెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఈ కార్యక్రమంలో భాగం కావడం జరిగినది ఇలాంటి దైవ కార్యక్రమాలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కుందు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు అలాగే పుట్లూరు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రైతులు కౌలు రైతులు వ్యవసాయ కూలీలు ఉపాధి కూలీలు పుట్లూరు మండల కేంద్రానికి అనేక సమస్యలపై వస్తుంటారని అన్నం టైంలో ఇక్కడ భోంచేస్తున్నారని ఇది చాలా తృప్తినిస్తుందని కమిటీ మెంబర్లు కుందు శ్రీనివాస్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు

## ఆయిల్ పామ్ తోటలకు ప్రజల ప్రాధాన్యత ఇవ్వండి : ఎమ్మెల్యే శిరీష దేవి



**అల్లూరిజిల్లా ప్రతినిధి :04:** అడ్డతీగల మండలం కోన లోవ గ్రామం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం సోమవారం జరిగింది. ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ.... ఆయిల్ పామ్ తోటలు పెంపకానికి ప్రభుత్వం రైతులకు సహాయం అందజేస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం రూ,123 కోట్లు సహాయాన్ని ఇప్పటివరకు సబ్సిడీగా అందజేయడం జరిగిందని అన్నారు. ఆదాయం వచ్చే ఈ తోటల పెంపకానికి రైతులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమం మా సమావేశంలో డి జి ఎం ప్రకాష్ పాల్గొన్నారు.

## మార్కెట్లలో బగ్గు మంటున్న కూరగాయల ధరలు



**అల్లూరి జిల్లా** : నేడు కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మార్కెట్లో కూరగాయలు ధరలు చూసి గిరిజనులు విస్తు పోతున్నారు. మొన్నటి వరకు రూ, 20 పలికిన కేజీ ఉల్లి ఒక్కసారిగా రూ, 40 పెరిగింది. దీంతో వినియోగదారులు కొనలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. టమాటా రూ 80 క్యారెట్టు బంగాళదుంపలు రూ,100,మిర్చి రూ, 180 పలికింది. మన్యంలో కూరగాయలు సాగు తగ్గిపోవడంతో దాదాపు అన్ని రకాల కూరగాయలు మైదాన ప్రాంతాల నుంచి వస్తున్నాయి. ఇందువలన కూరగాయలు మార్కెట్లో విపరీతమైన రేట్లు పెరిగిటానికి కారణమని వినియోగదారులు అంటున్నారు.

# వ్యోమగాములకు ఆదర్శం నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

**(05 ఆగష్టు "వ్యోమగామి నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ జన్మదినం" సందర్భంగా)**

చంద్రమండలంపై కాలుమోపిన మొదటి వ్యోమగామి (ఆస్ట్రనాట్)గా నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ అంతరిక్ష చరిత్రలో చెరగని అరుదైన రికార్డును నెలకొల్పాడు. 05 ఆగష్టు 1930న ఓహియా నగరంలో జన్మించిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ పర్డ్యూ యూనివర్సిటీలో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ డిగ్రీని పూర్తి చేసి, సదరన్ కాలిఫోర్నియా యూనివర్సిటీలో ఇంజనీకరింగ్ విభాగంలో పిజీ కూడా పూర్తి చేసారు. 1949 – 50 మధ్య కాలంలో నావల్ ఏవియేటర్‌గా, నేషనల్ అడ్వైజరీ కమిటీ ఫర్ ఏరోనాటిక్స్, నాసా(నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ ఆర్గనైజేషన్)లలో చేరిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్17 ఏండ్ల పాటు ఇంజనీర్‌గా సేవలు అందించారు. నాసాలో ప్రాజెక్ట్ పైలెట్‌గా దాదాపు 200 రకాల ఏయిర్‌క్రాఫ్ట్‌లు, జెట్స్, రాకెట్లు, హెలీకాప్టర్లు, గ్లైడర్స్‌ల్లో వైమానికుడిగా బహుముఖీన ప్రతిభను ప్రదర్శించారు. 1962లో ఆస్ట్రానాట్‌గా "జెమిని–8 మిషన్"లో భాగంగా 1966లో అంతరిక్షయానం విజయవంతంగా పూర్తి చేశారు. అంతరిక్షంలో నెలకొన్న తీవ్ర వాతారణాన్ని తట్టుకుంటూ మానసికంగా దృఢ విశ్వాసంతో చంద్రమండల ప్రయాణం పూర్తి చేసిన ఆర్మ్‌స్ట్రాంగ్ చూపిన సాహస స్ఫూర్తి నేటి తరానికి ప్రేరణగా నిలుస్తున్నది.

**బహుముఖ ప్రజ్ఞాశాలి నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ :**
నావల్ ఏవియేటర్, టెస్ట్ పైలెట్, యూనివర్సిటీ ప్రొఫెసర్, ఏరోనాటికల్ ఇంజనీర్ లాంటి పలు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ "అపోలో–11 ల్యూనార్ మాడ్యూల్" ప్రాజెక్ట్‌లో స్పేస్‌క్రాఫ్ట్ కమాండర్‌గా తొలి మానవ సహిత చంద్రమండల ప్రయాణానికి నాయకుడిగా సిద్ధం అయ్యారు. 16 జూలై 1969 రోజున నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్‌తో పాటు పైలెట్ బజ్ ఆల్డ్రిన్, మైఖేల్ కోలిన్స్‌లతో కలిసి చంద్రమండల ప్రయాణానికి ప్రారంభం అయ్యారు. 2.4 లక్షల మైళ్లు ప్రయాణించి 20 జూలై 1969న చంద్రమండలానికి చేరుకున్నారు. అదే రోజు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ వ్యోమనౌక లోంచా బయటకు వచ్చి చందమామ ఉపరితలంపై తొలిసారి కాలుమోపి, రెండున్నర గంటల పాటు చంద్రుడిపై బజ్ ఆల్డ్రిన్‌తో కలిసి సంచరించాడు. వ్యోమనౌకలో ఉన్న మైఖేల్ కాలిన్స్ కక్షలో మాత్రమే పరిభ్రమించాడు. అంతరిక్ష చరిత్రలో మొదటి మానవుడిగా రికార్డును నెలకొల్పారు. ఈ అంతరిక్ష మిషన్‌లో మొత్తంగా 8 రోజులు, 14 గంటలు, 12 నిమిషాలు అంతరిక్షంలో గడిపారు. చందమామ ఉపరితలంపై కాలుమోపిన మరు క్షణమే భావోద్వేగాలకు గురి అయిన ఆర్మ్‌స్ట్రాంగ్ మాట్లాడుతూ "చందమామ పై వేసిన ఓ చిన్న తొలి అడుగు, రేపటి మానవాళి అంతరిక్ష చరిత్రలో ఓ భారీ ముందడుగు" అంటూ పేర్కొన్నారు.

**అంతరిక్ష రంగంలో చెరగని ముద్ర:**
16వ ఏట 1947లో నావల్ ఏయిర్ కెడెట్‌గా, 1971 – 79 మధ్య కాలంలో సిన్సినాటీ యూనివర్సిటీలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగంలో ఆచార్యుడిగా, 1982 – 92 మధ్య కంప్యూటింగ్ టెక్నాలజీ ఫర్ ఏవియోషన్ విభాగానికి చైర్మన్‌గా ఆర్మ్‌స్ట్రాంగ్ సేవలు అందించారు. పలు ఏవియోషన్ సంఘాల్లో సభ్యుడిగా లేదా చైర్మన్‌గా పలు హోదాల్లో పని చేశారు. తన జీవితకాలంలో 17కు పైగా యూనివర్సిటీల నుంచి గౌరవ డాక్టరేట్లు పొంది పలు పురస్కారాలు స్వీకరించారు. ప్రెసిడెంట్స్ మెడల్, ఏవియేషన్ పురస్కారాలు, రాబర్ట్ ట్రోఫీలను అందుకున్నారు. 25 ఆగష్టు 2012న తన 82వ ఏట అనారోగ్యంతో తుది శ్వాస విడిచిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ ఆదర్శమయ జీవితం ఏరోనాటికల్ ఇంజనీర్స్, వ్యోమగాములకు దారి దీపంగా వెలుగులు చిమ్ముతూనే ఉన్నారు.అద్భుత ధైర్యానికి మారుపేరుగా నిలిచిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ జీవితం ఆసాంతం అంతరిక్ష శాస్త్రానికే అంకితం, నేటి ఆస్ట్రోనాట్స్‌కే ఆదర్శప్రాయం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా లోకేష్ గారు?చంద్రగిరి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి



**చంద్రగిరి:**ప్రభుత్వం నుంచి అందాల్సినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు అందక ప్రైవేటు కాలేజీల్లో విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వడం ఆపివేసిన కారణంగా రాష్ట్రంలో వేలాది విద్యార్థులు ఎంటెక్ చదివే అవకాశాన్ని కోల్పోయారని చంద్రగిరి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెంగల్ రెడ్డి తెలిపారు సర్టిఫికెట్ల మంజూరులో యూనివర్సిటీలు ప్రైవేటు కాలేజీల వ్యవహారం ఇష్టారాజ్యంగా ఉందని వాటిని నియంత్రించాల్సినటువంటి ఉన్నత విద్యాశాఖ అధికారులు ఏమాత్రం కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫలితంగా వేలాదిమంది విద్యార్థులు నష్టపోయారు బీటెక్ పూర్తి చేసుకున్న వారంతా ఈ ఏడాదిలో ఎంటెక్ లో చేరే అవకాశాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు ఫీజుల విషయంలో విద్యార్థులను యాజమాన్యాలు తీవ్ర ఒత్తిడి చేస్తున్నా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ఏం చేస్తున్నారో మాకు అర్థం కావడం లేదని అన్నారు అసలు విద్యార్థులను రాష్ట్రంలో ఏ కళాశాల యాజమాన్యం కూడా రియంబర్స్మెంట్ విషయంలో ఒత్తిడి చేయకూడదు ప్రశ్నించ కూడదు అని స్పష్టమైన ఆదేశాల ఇచ్చాం అధికారులందరూ కూడా ఆ దిశగా పనిచేస్తున్నారని నారా లోకేష్ గారు చెప్పిన మాటలు అన్నీ కూడా ఒట్టి మాటలేనని క్షేత్రస్థాయిలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఇవన్నీ విద్యాశాఖ మంత్రిగా ఉన్న లోకేష్ గారికి తెలిసిన ఏమాత్రం కూడా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేసి వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతూ ఉన్నారని తెలిపారు బీటెక్ పూర్తి చేసి ఎంటెక్ చేరాలనుకున్న వేల మంది విద్యార్థులు సీట్లు కోల్పోయిన పరిస్థితి , ఎంటెక్ లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన కౌన్సిలింగ్లో సర్టిఫికెట్ల పరిశీలన శనివారంతో ముగిసింది విద్యార్థులు ఆప్షన్లు ఎంపిక చేసుకునే అవకాశం కూడా ఆదివారం పూర్తయింది కానీ యూనివర్సిటీలు సర్టిఫికెట్లు ఇవ్వని కారణంగా వేలాదిమంది విద్యార్థులు నష్టపోయారు తక్షణమే స్పందించి విద్యార్థులందరికీ క్షమాపణ చెప్పి విద్యార్థులు నష్టపోకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు


# ఘనంగా అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవ వేడుక

**ఏలూరు జిల్లా ప్రతినిధి3:**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడిలో, అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవ వేడుకలు 04,ఆగష్టు, 2025 – వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించటం జరిగినది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఆధునిక ప్రపంచంలో వాణిజ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆర్థిక అభివృద్ధికి వాణిజ్యమే వెన్నెముక అని, ఈ రంగంలో అనేక ఉద్యోగావకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు.వాణిజ్య విభాగ అధిపతి రాజాబాబు "డిజిటల్ కామర్స్" పై ఆసక్తికరమైన ఉపన్యాసం ఇచ్చారు. ఇ–కామర్స్ మరియు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు వ్యాపార పద్ధతులను ఎలా మారుస్తున్నాయో, పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలను ఎలా కల్పిస్తున్నాయో ఆయన వివరించారు, శ్రీ కే.శాంతిబాబు వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు "అంతర్జాతీయ వాణిజ్యం" గురించి తెలియజేస్తూ, ప్రపంచ వాణిజ్య విధానాలు స్థానిక ఆర్థిక వ్యవస్థలపై ఎలా ప్రభావం చూపుతాయో విశ్లేషించారు.ఈ కార్యక్రమానికి పి. అచ్చి బాబు, డి.శంకర్ పోలయ, డా. సయ్యద్ మీర్ హసీం మరియు బి. శ్రీనివాసరావు కూడా హాజరై, తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుని వారిలో స్ఫూర్తిని నింపారు.అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవ వేడుకలు అత్యంత విజ్ఞానదాయకంగా, స్ఫూర్తిదాయకంగా సాగాయి. వాణిజ్య విద్య యొక్క ప్రాధాన్యతను, ప్రపంచ వ్యాపార రంగంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు విద్యార్థులను ఇది సన్నద్ధం చేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేయడం జరిగింది.



# అమ్మలదిన్నె గ్రామంలో నీటి సమస్యలు కరెంటు సమస్యలు తీర్చండి మండల ఎమ్మార్వో ఎంపీడీవో పంచాయతీ సెక్రెటరీ కి సిపిఎం నాయకులు విజ్ఞప్తి

**తాడిపత్రి ప్రతినిధి :04:**పెద్దపప్పూరు మండలంలోని అమ్మల దీన్నే గ్రామంలో నీటి సమస్య ఎక్కువగా ఉందని రోజు మార్చి రోజు నీళ్లు వస్తున్న ఆ నీళ్లు ఎక్కడ సాలడం లేదని సిపిఎం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అలాగే గ్రామంలో కరెంటు ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉందని అమ్మలదిన్నె గ్రామంలో చాలామందికి మేకలు గేదలు మూగజీవాలు ఉన్నాయని నీళ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని కరెంటు ఎప్పుడు పోతాదో ఎప్పుడు వస్తుందో ఎవరికీ తెలియని పరిస్థితి ఉందని ఈ సమస్య సిపిఎం పార్టీ నాయకులు దృష్టికి వచ్చి పంచాయతీ కార్యదర్శి ని సంప్రదించి కాలనీలో నీళ్లు తక్కువగా వస్తున్నాయని గతంలో ఉన్నటువంటి మాజీ సర్పంచ్ బోరు వేయించి మోటార్ బిగించి పైపులు వేసి ఎస్సీ కాలనీకి నీళ్లు వదిలారని ఆయన పోయిన తర్వాత వైసీపీ ప్రభుత్వంలో ఉన్నటువంటి సర్పంచ్ అవి తీసివేసి సచివాలయంలో ఏర్పాటు చేశారని ఎస్సీ కాలనీలోకి నీళ్లు సరిగ్గా రావడంలేదని ఓపోతున్నారు కరెంట్ విషయంలో చాలా ఇబ్బందులు ఉన్నాయని గతంలో బోరు వేసిన చోటే పైపులు బిగించి మోటర్ వేస్తే నీళ్లు వచ్చి కాలనీలో నీళ్లు లేకుండా ఇబ్బందులు లేకుండా ఉంటారని పంచాయతీ కార్యదర్శి తెలపడం జరిగింది విద్యుత్ వెల్ఫేర్ అందుబాటులో లేక చాలా చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రామంలో సిపిఎం నాయకులు ప్రెజర్ చేస్తే కాలని లో వీధిలైట్లు చేపించారని అవి మూడు నాల్ల ముచ్చటగా మిగిలిపోయాయని పంచాయతీ కార్యదర్శి రామాంజుల్ రెడ్డికి సిపిఎం మండల కార్యదర్శి అమ్మలదిన్నె కుల్లాయప్ప కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు అర్జీ ఇవ్వడం జరిగింది వెంటనే స్పందించిన పంచాయతీ కార్యదర్శి సిపిఎం నాయకులు తో కలిసి గ్రామంలో కలిసి తిరగడం జరిగింది స్పందించిన పంచాయతీ కార్యదర్శి పై అధికారులతో మాట్లాడి విద్యుత్ సమస్యలు నీటి సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది సిపిఎం నాయకులు పంచాయతీ కార్యదర్శికి అభినందనలు తెలిపి పెద్దపుపురం మండల ఎమ్మార్వో బాలరాజు కలిసి స్మార్ట్ మీటర్ల పై అర్జీ ఇవ్వడం జరిగింది గతంలో ప్రతిపక్షంలో ఉన్నటువంటి నారా లోకేష్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లు బిగించమని విద్యుత్ చార్జీలు పెంచమని మాట ఇచ్చారని వైసీపీ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టాలని పిలుపునిచ్చిన నారా లోకేష్ ఈరోజు ప్రభుత్వ కార్యాలయంలో స్మార్ట్ మీటర్లు బిగించడం ఎంతవరకు సమంజసమని సిపిఎం నాయకులు ప్రశ్నించారు సందర్భంగా కమ్యూనిస్టు పార్టీలు లేకపోతే ప్రభుత్వాలు ఎంతకైనా తెగించి ప్రజలపై అధిక భారం మోపుతారని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే పార్టీలు ఏదైనా ఉందంటే అది కమ్యూనిస్టు పార్టీలను ఈ సందర్భంగా తెలిపారు ఇదే సందర్భంలో ఎమ్మార్వో అమ్మలదిన్నె గ్రామంలో ఉన్నటువంటి పలు సమస్యలపై ఎమ్మార్వోకు వివరించడం జరిగింది. ఆయన స్పందించి ఖచ్చితంగా మీ సమస్యలు తీరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే ఎంపీడీవో శకుంతలమ్మ ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీలకు ఆరువాల ఆరు వారాల పెండింగ్లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని ఉపాధి కూలీలు బిల్లులు పడక స్థల ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా ఎంపీడీవోకి అర్జీ ఇవ్వడం జరిగింది. స్పందించిన ఎంపీడీవో పై అధికారులతో మాట్లాడి పెండింగ్లో ఉన్న ఉపాధి బిల్లులు మంజూరు చేయిస్తామని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అమ్మలదిన్నె కుళ్లాయప్ప సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు కాలుల్ల ఆంజనేయులు పాల్గొన్నారు






# రంప చోడవరం : అర్జీలు స్వీకరించిన ITDA పిఓ కట్టా సింహాచలం

**అల్లూరి జిల్లా 04:** రంపచోడవరం ఐటీడీఏ లో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ లో ప్రజలు నుంచి పిఓ సింహాచలం అర్జీలు స్వీకరించారు. రంపచోడవరం మండలం కాక వాడ నుంచి చిలకల గూడెం,రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు అర్జీ సమర్పించారు. చిలకల గూడెంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని కోరారు. వై రామవరం మండలం బొడ్డకండి గ్రామ అంగన్వాడి కేంద్రానికి కొత్త భవనం నిర్మించాలని వేడుకున్నారు. ఎత్తిపోతల పథకానికి 3 పేస్ విద్యుత్ సదుపాయం కల్పించాలన్నారు.



## టెస్టు క్రికెట్ గూజ్‌బంప్స్ పర్ఫార్మెన్స్ 10/10

# గిల్ సేనపై సచిన్ ప్రశంసలు



ఓవల్: ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌ను 2-2తో డ్రా చేసుకున్న టీమిండియాపై ప్రశంసలు కురుస్తున్నాయి. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్‌తన ఎక్స్ అకౌంట్‌లో స్పందించా రు. హై టెన్షన్ పుట్టించిన ఆఖరి టెస్టులో గిల్ సేన కేవలం ఆరు రన్స్ తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. దీనిపై సచిన్ కామెంట్ చేస్తూ.. టెస్టు క్రికెట్.. గూస్‌బంప్స్ తెప్పించిందన్నారు. సిరీస్‌ను 2-2తో సమం చేయడం అద్భుతమన్నారు. సిరీస్‌లో ఆటగాళ్ల ప్రదర్శనను సచిన్ మెచ్చుకున్నారు. ప్లేయర్ల పర్ఫారెన్స్‌కు 10-10 మార్క్ వేశారు సచిన్. ఇండియాకు చెందిన సూపర్‌మెన్.. సూపర్ విక్టరీ కొట్టినట్లు తన ఎక్స్‌లో రియాక్ట్ అయ్యారు.బీసీసీఐ మాజీ అధ్యక్షుడు, టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ రియాక్ట్ అవుతూ.. టీమిండియా అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించిందన్నాడు. టెస్టు క్రికెట్ ఉత్తమ ఫార్మాట్ అని, సభ్యులందరికీ అతను కంగ్రాట్స్ తెలిపాడు. సిరాజ్ రాణించిన తీరును సౌరవ్ మెచ్చుకున్నాడు. మ్యాచ్‌ను వీక్షించడం ఆనందంగా ఉందన్నాడు. ప్రసిద్ధ్, ఆకాశ్‌దీప్, జైస్వాల్‌ను కూడా అతను మెచ్చుకున్నాడు.

# హోల్డర్ ఆల్‌రౌండ్ షో ఆఖరి బంతికి పాక్‌పై విండీస్ విజయం




లాడర్‌హిల్(యూఎస్‌ఏ) : వెస్టిండీస్ ఎట్టకేలకు గెలుపు బాట పట్టింది. ఆస్ట్రేలియాతో టెస్టు, టీ20 సిరీస్‌ల్లో వైట్‌వాష్ ఎదుర్కొన్న విండీస్..పాకిస్థాన్‌పై సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటింది. ఆదివారం తెల్లవారుజామున (భారత కాలమానం ప్రకారం) జరిగిన రెండో టీ20లో 2 వికెట్ల తేడాతో పాక్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్ కాస్తా ప్రస్తుతం 1-1తో సమమైంది. పాక్ నిర్దేశించిన 134 పరుగుల లక్ష్యఛేదనలో విండీస్ 8 వికెట్లు కోల్పోయి 135 పరుగులు చేసింది. ఓపెనర్లు అలిక్ అతానజె(2), జెవెల్ అంద్రూ(12) ఘోరంగా విఫలమవగా, కెప్టెన్ షాయ్‌హోప్(21), రోస్టన్ చేజ్(16), మోతీ(28) జట్టును పోటీలో నిలిపారు.చివర్లో రొమారియో షెఫర్డ్(15)తో కలిసి జాసన్ హోల్డర్(16 నాటౌట్) జట్టును గెలుపు తీరాలకు చేర్చాడు. చివరి బంతికి ఫోర్ కొట్టిన హోల్డర్ జట్టుకు ఉత్కంఠ విజయాన్ని అందించాడు. నవాజ్, సయిమ్ ఆయూబ్ రెండేసి వికెట్లు తీశారు. అంతకుముందు హోల్డర్(4-19) రొమారియో షెఫర్డ్(15)తో కలిసి జాసన్ హో ధాటికి పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 133-9 స్కోరు చేసింది. హసన్ నవాజ్(40), ఫకర్ జమాన్(20) రాణించారు. హోల్డర్ బౌలింగ్ ధాటికి పాక్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టును గెలిపించిన హోల్డర్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఇరు జట్ల మధ్య నిర్ణయాత్మక మూడో టీ20 సోమవారం జరుగనుంది.

# ఐపీఎల్ 'ఆల్‌టైమ్ జట్టు'లో కోహ్లీ, బుమ్రా కెప్టెన్‌గా మిస్టర్ కూల్ ధోనీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ అంటేనే విధ్వంసక బ్యాటర్లు కళ్ల ముందు మెదలుతారు. తమదైన షాట్లతో, దూకుడుతో అభిమానులను అలరించిన ఆటగాళ్లు చాలామందే. వీళ్లలో పదకొండు మందిని ఎంపిక చేయడం చాలా కష్టమే. కానీ, దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు ఏబీ డివిలియర్స్ ఆ సాహసం చేశాడు. తనతో పాటు ఆడిన, తాను చూసిన గొప్ప ఆటగాళ్లను ఏరికోరి తుది జట్టులోకి తీసుకున్నాడీ మిస్టర్ 360. అయితే.. ఆశ్చర్యకరంగా ఏడుగురు భారత క్రికెటర్లు అతడి తుది జాబితాలో ఉండడం విశేషం.గత 18 సీజన్లలో ఐపీఎల్‌పై చెరగని ముద్ర వేసిన రోహిత్ శర్మ, మాథ్యూ హేడెన్‌లను ఓపెనర్లుగా ఎంపిక చేశాడు డివిలియర్స్. మిస్టర్ కూల్ మహేంద్ర సింగ్ ధోనీని సారథిగా ఈ సఫారీ మాజీ ప్లేయర్ ఆల్‌టైమ్ ఐపీఎల్ టీమ్‌ను ఆదివారం ప్రకటించాడు.గత 18 సీజన్లలో ఐపీఎల్‌పై చెరగని ముద్ర వేసిన రోహిత్ శర్మ, మాథ్యూ హేడెన్‌లను ఓపెనర్లుగా ఎంపిక చేశాడు డివిలియర్స్.డివిలియర్స్ ఐపీఎల్ ఆల్‌టైమ్ జట్టులో భారత మాజీ ఆటగాళ్లకు పెద్ద పీట వేశాడు. ఏకంగా ఏడుగురిని తీసుకున్నాడీ విధ్వంసక బ్యాటర్. విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యాలు మిడిలార్డర్ బ్యాటర్లుగా చోటు సంపాదించగా.. ఎంఎస్ ధోనీ వికెట్ కీపర్‌గా, కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. యార్కర్ కింగ్ జస్ప్రీత్ బుమ్రా, యజ్వేంద్ర చాహల్ బౌలింగ్ దళంలో ఉండగా.. శ్రీలంక వెటరన్ లసిత్ మలింగ, న్యూజిలాండ్ మాజీ ఆల్‌రౌండర్ డానియల్ వెటోరీలు ఆల్‌టైమ్ జట్టులో స్థానం సాధించారు.డివిలియర్స్ ఆల్‌టైమ్ ఐపీఎల్ జట్టు : రోహిత్ శర్మ, మాథ్యూ హేడెన్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, ఏబీ డివిలియర్స్, హార్దిక్ పాండ్యా, ఎంఎస్ ధోనీ(కెప్టెన్, వికెట్ కీపర్). జస్ప్రీత్ బుమ్రా, యజ్వేంద్ర చాహల్, లసిత్ మలింగ, డానియెల్ వెటోరీ.

# ఆసియా కప్ వేదికలు ఖరారు టైమింగ్ తెలుసా




ఈ ఏడాది పురుషుల ఆసియాకప్ తటస్థ వేదికపై జరుగనుంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆమోదం తెలపడంతో ఈమధ్యే ఆసియా క్రికెట్ కౌన్సిల్ షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకూ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా టీ20 ఫార్మాట్లో ఆసియా కప్ టోర్నీని నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఏసీసీ ఆసియా కప్ మ్యాచ్‌ల వేదికలను ఖరారు చేసింది. దుబాయ్, అబూదాబీలో మ్యాచ్‌లు జరపాలని ఏసీసీ నిర్ణయించింది. యూఏఈ కాలమానం ప్రకారం సాయంత్రం 6 గంటలకు (భారత కాలమానం ప్రకారం రాత్రి 730 గంటలకు) మ్యాచ్‌లు ప్రారంభం అవుతాయయని ఏసీసీ వెల్లడించింది.'ఏసీసీ టీ20 ఆసియా కప్ వేదికలు, మ్యాచ్ సమయాలను నిర్ణయించాం. ఈ మెగా టోర్నీ సందర్భంగా స్టేడియాలు కిక్కిరిసి పోతాయని భావిస్తున్నాం. ఆసియా ఖండంలోని అత్యుత్తమ జట్లు ఈ ప్రతిష్ఠాత్మక ట్రోఫీ కోసం కొదమ సింహాల్లా తలపడనున్నాయి. ఉపఖండం వ్యాప్తంగా అభిమానులకు ఈ టోర్నీ అసలైన క్రికెట్ మజాను పంచనుంది ' అని ఏసీసీ అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ తెలిపాడు.రౌండ్ రాబిన్ పద్ధతిలో జరుగునున్న ఆసియా కప్‌లో 8 జట్లు పోటీపడనున్నాయి. భారత్, శ్రీలంక, పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గనిస్థార్, యుఏఈ, ఒమన్, హాంకాంగ్ జట్లు టైటిల్ పోరుకు సిద్ధమవుతున్నాయి. 19 రోజుల పాటు జరిగే ఆసియా కప్‌లో లీగ్ మ్యాచ్‌లతో కలిపి 19 మ్యాచ్‌ల ఉంటాయి. సెప్టెంబర్ 15న రెండు మ్యాచ్‌లు హాంకాంగ్ జట్లు టైటిల్ పోరుకునిర్వహించనున్నారు. తొలిపోరులో ఒమన్ జట్టు ఆతిథ్య యూఏఈని ఢీకొట్టనుంది. అనంతరం.. శ్రీలంక జట్టు హాంకాంగ్‌తో తలపడనుంది. భారత జట్టు లీగ్ మ్యాచ్‌ల విషయానికొస్తే%ా% సెప్టెంబర్ 10న యూఏఈతో, సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో, సెప్టెంబర్ 19న ఒమన్‌తో ఆడనుంది. టీమిండియా సూపర్ -4 మ్యాచ్‌ల తేదీలు లీగ్ ఫలితాలపై ఆధారపడనున్నాయి. సెప్టెంబర్ 28న ఫైనల్ మ్యాచ్‌తో విజేత ఎవరో తేలిపోనుంది.

# మరిన్ని కష్టాల్లో అనిల్ అంబానీ బ్యాంకులకు ఈడీ లేఖలు



బ్యాంకులకు రుణాల ఎగవేత కేసుల్లో రిలయన్స్‌గ్రూపు చైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే ఆయనను ఆగస్టు 5న విచారణకు రావాల్సిందిగా ఆదేశించిన ఈడీ.. రూ. 3 వేల కోట్ల రుణ మోసం కేసులో లుకౌట్ నోటీసులు కూడా జారీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా అనిల్ అంబానీ కంపెనీలకు రుణాలు ఇచ్చిన బ్యాంకులకు ఈడీ లేఖ రాసింది. రిలయ న్స్ హౌసింగ్ ఫైనాన్స్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్‌కు రుణాలు ఇచ్చిన 12-13 ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులకు ఈడీ తాజాగా లేఖలు రాసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యూకో, పంజాబ్, సింద్ బ్యాంక్‌ల నుంచి రుణాల ఎగవేతకు సంబంధించిన వివరాలను తమకు ఇవ్వాలని కోరినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మరోవైపు ఈ రుణాలకు సంబంధించి కొంత మంది బ్యాంకు అధికారులను కూడా ఈడీ పశ్నించే అవకాశం ఉందని తెలిసింది.కాగా, 2017 నుంచి 2019 వరకు ఎస్ బ్యాంక్ నుంచి తీసుకున్న రూ.3 వేల కోట్ల రుణాలను అక్రమంగా దారి మళ్లించారనే ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేపట్టిన విషయం తెలిసిందే. గ్రూపు కంపెనీలకు రుణాలు ఇవ్వడానికి ముందు బ్యాంక్ ప్రమోటర్లతో సంబంధం ఉన్న సంస్థలకు నిధులు బదిలీ అయ్యాయని ఈడీ అధికారులు గుర్తించారు. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు సంబంధించిన విషయాలను ఈడీతో అధికారులు పంచుకున్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.3,742.60 కోట్లుగా ఉన్న కార్పొరేట్ రుణ వితరణ ఆ మరుసటి ఏడాదికి గాను రూ.8,670 కోట్లకు పెరిగింది...రుణ ఎగవేతకు సంబంధించి అనిల్ అంబానీకి సంబంధించిన కంపెనీలో సోదాలు నిర్వహించిన ఈడీ అధికారులు.. పలు కీలక డాక్యుమెంట్లు, కంప్యూటర్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వీటిని పరిశీలించిన దర్యాప్తు అధికారులు.. అనిల్ అంబానీకి సమన్లు పంపారు. ఈ నెల 5న న్యూఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో చారణకు హాజరుకావాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఈడీ విచారణ నుంచి తప్పించుకునే అవకాశం లేకుండా ఉండేందుకు లుకౌట్ నోటీసులు కూడా జారీ చేసింది.

# గత ఐదేళ్లలో అత్యధిక రాబడిని ఇచ్చిన టాప్ 3 మ్యూచువల్ ఫండ్స్




మనలో చాలా మంది మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడానికి ప్రధాన కారణం డబ్బు త్వరగా పెరగాలని కోరుకోవడమే. ఒత్తిడి లేకుండా లాభాలు వచ్చేలా ఉండాలని భావిస్తుంటారు. కానీ అనేక మందికి కూడా ఎలాంటి ఫండ్లలో ఇన్వెస్ట్ చేయాలనే విషయాలు తెలియవు. అయితే (అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా) జూలై 31, 2025 డేటా ప్రకారం, గత ఐదేళ్లలో మంచి రాబడి ఇచ్చిన టాప్ మ్యూచువల్ ఫండ్స్ గురించి ఇక్కడ తెలుసుకుందాం. 1. స్మాల్ క్యాప్ - క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్ఒకవేళ మీరు భారీ రాబడితోపాటు మార్కెట్‌లో హెచ్చుతగ్గులను తట్టుకోగలిగితే ఈ ఫండ్ మీకు సరిపోతుంది. గత ఐదేళ్లలో ఈ ఫండ్ ఏకంగా 40.17% వార్షిక రాబడిని ఇచ్చింది. దీని బెంచ్‌మార్క్ (నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250అదే కాలంలో 32.74 ఇచ్చింది. అంటే, ఈ ఫండ్ తన బెంచ్‌మార్క్‌ను దాటి అద్భుతంగా పనిచేసింది. కానీ స్మాల్ క్యాప్ ఫండ్స్ చాలా రిస్క్‌తో కూడుకున్నవనే విషయం గుర్తుంచుకోవాలి. కాబట్టి ఈ ఫండ్ ఎంచుకునేవారు దీర్ఘకాలిక దృష్టితో ఉండాలి. 2. మిడ్ క్యాప్ - మోతీలాల్ ఓస్వాల్ మిడ్‌క్యాప్ ఫండ్‌మిడ్ క్యాప్ ఫండ్స్ అంటే కొంత మందికి అంత ఆకర్షణగా కనిపించకపోవచ్చు. కానీ మోతీలాల్ ఓస్వాల్ మిడ్‌క్యాప్ ఫండ్ గత ఐదేళ్లలో సంవత్సరానికి 36.52% రాబడిని ఇచ్చింది. దీని బెంచ్‌మార్క్ (నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 30.42% ఇచ్చింది. అంటే, ఈ ఫండ్ తన బెంచ్‌మార్క్‌ను దాటేసింది. స్మాల్ క్యాప్స్ కంటే దీనిలో కూడా కొంచెం రిస్క్ తక్కువగా ఉంటుంది. 3. లార్జ్ క్యాప్ - నిప్పాన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్లార్జ్ క్యాప్ ఫండ్స్‌ను సాధారణంగా సురక్షితమైన పెట్టుబడిగా చూస్తారు. ఎందుకంటే, ఇవి రిలయన్స్, టీసీఎస్, ఇన్ఫోసిస్ లాంటి పెద్ద, బలమైన కంపెనీల్లో పెట్టుబడులు చేస్తాయి. కూడుకున్నవనే విషయం గుర్తుంచుకోవాలి. కాబట్టి ఈ ఫండ్ ఈ ఫండ్ గత ఐదేళ్లలో సంవత్సరానికి 26.21% రాబడిని ఇచ్చింది. దీని బెంచ్‌మార్క్ 100 19.94% ఇవ్వడం విశేషం. కాబట్టి, మీరు స్థిరమైన రాబడి కావాలని చూస్తూ, ఎక్కువ రిస్క్ వద్దనుకుంటే ఈ ఫండ్ బెటర్. అయినా, దీన్ని కూడా రిస్క్‌తో కూడినదిగా గుర్తించింది. ఎందుకంటే ఇది ఈక్విటీ ఫండ్.ఏ ఫండ్ ఎంచుకోవాలి?కొందరు భారీ లాభాల కోసం రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా ఉంటారు. మరికొందరు స్థిరమైన రాబడి కోసం చూస్తారు. ఈ మూడు ఫండ్స్ గత ఐదేళ్లలో తమ రాబడులను నిలబెట్టుకు న్నాయి. కానీ, మీరు మీ సౌకర్యం, రిస్క్ తీసుకునే స్థాయి ఆధారంగా ఫండ్ ఎంచుకో వాలి.గమనిక: స్టాక్ మార్కెట్ లేదా మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేయాలని ఆంధ్రజ్యోతి సూచించదు. మీకు పెట్టుబడి చేయాలని ఆసక్తి సలహా, సూచనలు తీసుకోవడం మంచిది.

# లాభాల బాటలో సూచీలు




లాభాల్లో ఉన్న టాప్ స్టాక్స్ ఇవే..గత వారం వరుసగా నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు ఈ వారాన్ని కాస్త సానుకూలంగా ప్రారంభించాయి. కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపుతుండడంతో సూచీలు లాభాల బాటలో ఉన్నాయి. భారత్‌పై ట్రంప్ పన్నుల ఎఫెక్ట్, అంతర్జాతీయంగా మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ స్టాక్ మార్కెట్లు పాజిటివ్‌గా ట్రేడ్ అవుతుండడం విశేషం. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతున్నాయి శుక్రవారం ముగింపు (80, 599)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం లాభాలతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత లాభాలను ఆర్జించింది. ఒక దశలో దాదాపు 300 పాయింట్లు ఎగబాకి 80, 902 వద్ద గరిష్టానికి చేరింది. ప్రస్తుతం ఉదయం 10:20 గంటల సమయంలో సెన్సెక్స్ 142 పాయింట్ల లాభంతో 80, 742 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 70 పాయింట్ల లాభంతో 24, 635 వద్ద కొనసాగుతోంది.సెన్సెక్స్‌లో యూపీఎల్, ఎమ్ఎంఎక్స్ ఇండియా, డెలివరీ, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్, సెయిల్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్, ఏబీబీ ఇండియా, నువమా వెల్త్, గోద్రేజ్ కన్స్యూమర్, సీమన్స్ షేర్లు నష్టాల బాటలో కొనసాగు తున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 316 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 29 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 87.36గా ఉంది.

# ఆటుపోట్లు తప్పవు స్టాక్ రికమండేషన్స్

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం తీవ్ర ఆటుపోట్లకు లోనయ్యే అవకాశం కనిపిస్తోంది. అమెరికా సుంకాల ప్రభావం తక్కువే అయినప్పటికీ మారుతున్న అంతర్జాతీయ రాజకీయ సమీకరణాలు ఇన్వెస్టర్లను కలవరపెడుతున్నాయి. పైగా అమెరికాలో నిరుద్యోగ డేటా, ద్రవ్యోల్బణం వంటివి ప్రతికూలంగా మారాయి. బెంచ్ మార్క్ సూచీలు స్వల్ప, మధ్యకాలంలో బలహీనతను సూచిస్తున్నాయి. మదుపరులు అప్రమత్తంగా ఉండటం మంచిది.హ్యుండయ్ మోటార్స్: తాజా గరిష్ఠం తర్వాత ఈ షేరు పుల్‌బ్యాక్ అయ్యింది. 20 రోజుల మూవింగ్ యావరేజెస్ వద్ద మద్దతు తీసుకున్నాయి. తాజా ఆర్థిక ఫలితాలు, డివిడెండ్‌తో ఇన్వెస్టర్లు ఆసక్తిని కనబరుస్తున్నారు. మూమెంటమ్ బాగుంది. గత శుక్రవారం రూ.2,181 వద్ద క్లోజైన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.2,150 శ్రేణిలో ప్రవేశించి రూ.2,280 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. రూ.2,120 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.జిందాల్ స్టెయిన్‌లెస స్టీల్: మార్చిలో ట్రెండ్ రివర్సల్ అయిన తర్వాత ఈ షేరు ప్రస్తుతం ఎగువ స్థాయిలో సైడ్‌వేసలో చలిస్తోంది. నష్టాల మార్కెట్లోనూ బలం ప్రదర్శిస్తోంది. రిలేటివ్ స్ట్రెంత్ బాగుంది. మీడియం, షార్ట్‌టర్మ్ మూమెంటమ్ మెరుగ్గా ఉంది. గత శుక్రవారం రూ.706 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.680 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.770/800 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు.

## వేతనాల పెంపు డిమాండ్ కి నో తగ్గేదే లే అంటున్న ఫిలిం ఛాంబర్


తెలుగు ఫిలిం ఇండస్ట్రీ మరో పెద్ద సమస్యను ఎదుర్కొంటోంది. వర్కర్స్ ఫెడరేషన్‌కు చెందిన 24 కార్మిక సంఘాలు వేతనాల పెంపు కోసం సినిమా షూటింగ్‌లను నిలిపివేయాలంటూ బంద్‌కు పిలుపునిచ్చాయి. వర్కర్ల ప్రధాన డిమాండ్ వేతనాలను 30 శాతం మేర పెంచాలని. ఈ మేరకు ఫెడరేషన్ ప్రతినిధులు ఫిలిం ఛాంబర్‌తో చర్చలు జరిపారు. అయితే ఈ చర్చలు అనుకూల ఫలితాలు ఇవ్వకపోవడంతో, నిరసనగా బంద్ ప్రకటించారు. ఫెడరేషన్ బంద్ ఇప్పటికే షూటింగ్‌లపై ప్రభావం చూపిస్తుంది. దాదాపు అన్ని షూటింగ్స్ ఆగినట్టు తెలుస్తుంది. అయితే పవన్ కళ్యాన్ ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ నడుస్తుండగా, ఇందుకోసం ముంబై నుండి సినీ కార్మికులని రంగంలోకి దింపినట్టు సమాచారం.అయితే ఈ బంద్‌పై తెలుగు ఫిలించాంబర్ గట్టిగానే స్పందించింది. ఫెడరేషన్ పక్షపాతంగా 30 శాతం వేతనాల పెంపును డిమాండ్ చేస్తోంది. ప్రస్తుత చట్టాల ప్రకారం నైపుణ్యం ఉన్నవారికి, లేని వారికి కనీస వేతనాల కంటే ఎంతో ఎక్కువ చెల్లిస్తున్నాం. ఫెడరేషన్ బంద్ వల్ల నిర్మాణంలో ఉన్న చిత్రాలకు భారీ నష్టాన్ని కలిగిస్తుంది. చాలా దశాబ్దాలుగా ఫెడరేషన్ సభ్యులతో కలసి పనిచేస్తున్న మనం వారి నిర్ణయాన్ని ఖండిస్తున్నాం. ఈ సమస్య పరిష్కారం కోసం ఛాంబర్ సంబంధింత అధికారులతో చర్చలు జరుపుతోంది. నిర్మాతలు ఎలాంటి స్వతంత్ర చర్యలు



లేదా సంఘాలతో ప్రత్యేక ఒప్పందాలు చేసుకోకుండా ఛాంబర్ జారీ చేసే దిశా నిర్దేశాలని ఖచ్చితంగా అనుసరించాలని తెలియజేస్తున్నాం. ప్రస్తుత చట్టాల ప్రకారం నైపుణ్యం ఉన్నవారికి, శాశ్వత పరిష్కారం, మెరుగైన భవిష్యత్తు కోసం మనమంతా ఐక్యతతో ఉండాలి" అంటూ ఫిలిం ఛాంబర్ లేఖలో పేర్కొంది. మరిన్నివివరాలు త్వరలో తెలియజేస్తామని పేర్కొన్నారు.అయితే బంద్ వలన చిత్ర పరిశ్రమ మరింత ఇబ్బందులలో పడుతున్న నేపథ్యంలో బేబి చిత్ర నిర్మాత ఎస్కేఎన్ తన సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర పోస్ట్ పెట్టారు. ఇప్పటికే ఆడియన్స్ థియేటర్స్ కి దూరం, ఇప్పుడు అదనపు వేతనాల భారం, ఓటీటీ శాటిలైట్స్ అగమ్య గోచరం, పైరసీ పుండుమీద కారం, పేరుకే వినోద పరిశ్రమ నిర్మాతల శ్రమ విషాదమే అని కామెంట్స్ చేశారు. అయితూ షూటింగ్‌లపై బంద్ ప్రభావం కొనసాగితే, సినిమా రిలీజ్ డేట్స్ లో మార్పులు వచ్చే అవకాశం ఉంది. మరోవైపు ప్రభుత్వం ఈ వివాదంలో జోక్యం చేసుకుంటుందా? లేకుంటే ఫిలిం ఛాంబర్ ఫెడరేషన్ మధ్య చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందా? అన్నది పరిశ్రమ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## సోషల్ మీడియాని షేక్ చేసిన వైరల్ వయ్యారి వీడియో సాంగ్ విడుదల

ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాని బాగా ఊపేసిన సాంగ్ వైరల్ వయ్యారి. 'వైరల్ వయ్యారి నేనే.. వయసొచ్చిన అణుబాంబును' అనే పాటని ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్‌లలో చిన్నా-పెద్దా అనే తేడా లేకుండా ప్రతి వయస్సు వారు తమదైన స్టైల్లో డ్యాన్స్‌లు చేస్తూ అలరించారు. ఇటీవలే కర్ణాటకకు చెందిన ఓ విద్యార్థిని ఈ పాటకు అదిరిపోయే డ్యాన్స్ చేసి హీరో మనసు గెలుచుకుంది. చిన్నారి డ్యాన్స్ చూసి ఆకర్షితులైన కిరీటి, తన సోషల్ మీడియా ఖాతాలో ఈ వీడియోను షేర్ చేస్తూ చిన్నారిని మెచ్చుకున్నారు. అంతేకాదు, ఆమెకు ఒక చిన్న కానుక కూడా అందించారు.ఇటీవలి కాలంలో ప్రేక్షకులను ఉర్రూతలూగించిన పాటల్లో వైరల్ వయ్యారి సాంగ్ ముందు వరుసలో నిలిచింది . కిరీటి, శ్రీలీల జంటగా నటించిన జూనియర్ సినిమా లోని ఈ పాటకు యూట్యూబ్‌లోనూ, సోషల్ మీడియాలోనూ విపరీతమైన క్రేజ్ దక్కింది. దేవిశ్రీ ప్రసాద్ ఇచ్చిన ఉత్సాహభరితమైన ట్యూన్స్‌కు కిరీటి, శ్రీలీల డ్యాన్స్ స్టెప్పులు పర్ఫెక్ట్ మాస్‌తో మేళవించడంతో ఈ సాంగ్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇప్పటికే లిరికల్ వర్షన్ అభిమానుల్ని ఊపేసింది. ఇప్పుడు తాజాగా ఫుల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇప్పుడు ఈ వీడియో కూడా నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. మీరు ఈ వీడియోపై ఓ లుక్కేయండి.జూనియర్ సినిమా విషయానికి వస్తే.. ప్రముఖ రాజకీయ నాయకుడు, మాజీ మంత్రి గాలి జనార్ధన రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి హీరోగా పరిచయం అయిన ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటించింది.



రాధాకృష్ణ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రం జులై 18న తెలుగు, కన్నడ భాషలలో విడుదలైంది. ఈ సినిమా మంచి వసూళ్లు సాధించింది. ముఖ్యంగా 'వైరల్ వయ్యారి' పాటకు యువత విపరీతంగా స్పందిస్తోంది. శ్రీలీల ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్, కిరీటి స్టెప్పులకు అభిమానులు ఫిదా అయ్యారు.

## అజిత్ కుమార్ భావోద్వేగ పోస్ట్ 33 ఏళ్ల సినీ ప్రయాణం

తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ సినీ ఇండస్ట్రీలోకి ప్రవేశించి 33 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తన అభిమానులకు ఓ భావోద్వేగ పోస్ట్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తన సినీ ప్రయాణం లో ఎదురైన కష్టాలు, విమర్శలు, విజయాలు అన్నింటినీ ఓ లేఖ రూపంలో పంచుకున్నారు. నా సినీ జీవితం ఒక్కరోజూ సాఫీగా సాగలేదు. సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుండి రాలేదు. నేను బయట వ్యక్తిని. నా స్థాయికి చేరుకోవడం అంత సులభం కాదు అంటూ అజిత్ పేర్కొన్నారు. జీవితంలో ఎన్నో మానసిక ఒత్తిడులు, వైఫల్యాలు ఎదురైనా కూడా వెనక్కి తగ్గలేదు.సినిమాల్లో ఊహించలేని పరాజయాలను చూశాను. దుర్భర సమయాల్లోనూ మీరు నాకు అండగా నిలిచారు. నా దగ్గర ఏమీ లేనప్పుడు కూడా మీరు నాతో ఉన్నారు. మీ ప్రేమే నన్ను నిలబెట్టింది," అని అభిమానులపై తన కృతజ్ఞతలు తెలియజేశారు. మోటార్ రేసింగ్‌లోనూ ఎన్నో గాయాలయ్యాయి. కొంతమంది నన్ను ఆపేందుకు ప్రయత్నించారు. అయినా నేను ఊహించిన స్థాయికి ఎదిగాను. ధైర్యంగా ముందడుగు వేస్తే ఏదైనా సాధ్యమని చూపించాను అని వివరించారు. తన జీవిత భాగస్వామి షాలిని గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ఆమె నా వెన్ను బలంగా నిలిచింది. ఆమె లేకపోతే ఇవన్నీ సాధ్యమయ్యేవి కావు" అని తెలిపారు."నేను ఎక్కువ సినిమాలు తీయకపోవచ్చు, ఎప్పుడూ మీతో మాట్లాడకపోవచ్చు. కానీ మీ ప్రేమను ప్రతి క్షణం ఆస్వాదిస్తాను. నా లోపాలను కూడా అంగీకరించిన మీరు నిజంగా గొప్పవారు," అని అజిత్ పేర్కొన్నారు. తన అభిమానులతో పాటు విమర్శకులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అజిత్. విమర్శలే నాకు మరింత మెరుగవ్వాలనే స్ఫూర్తినిచ్చాయి అని వెల్లడించారు. భవిష్యత్‌లో మోటార్ రేసింగ్‌లోను మన



దేశం గర్వపడే స్థాయికి తీసుకెళ్తాను అంటూ తన లక్ష్యాన్ని తెలియజేశారు. అజిత్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అభిమానులు హ్యాష ట్యాగ్ ట్రెండ్ చేస్తున్నారు. సినీ ప్రముఖులు అజిత్ 33 ఏళ్ల సినీ ప్రయాణానికి శుభాకాంక్షలు తెలుపుతూ హృదయపూర్వక పోస్ట్‌లు చేస్తున్నారు. అజిత్ కుమార్ నటుడిగా మాత్రమే కాకుండా రేసర్, ఫిలాసఫర్ గా కూడా అభిమానుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.

## బిగ్ బాస్‌లోకి ఆ ఇద్దరు టాలీవుడ్ హీరోల ఎంట్రీ ఆ కాంట్రవర్సీ బ్యూటీ కూడా ఫిక్స్

ఫ్రెండిషిప్ డేను పురస్కరించుకుని బిగ్ బాస్ కు సంబంధించి ఒక ఆసక్తికరమైన వీడియోను రిలీజ్ చేశారు. ఇప్పటివరకు జరిగన బిగ్ బాస్ తెలుగు అన్ని సీజన్లోకి సంబంధించిన మధుర క్షణాలను ఇందులో చూపించారు. బిగ్ బాస్ మొదటి సీజన్ హెూస్ట్ గా ఎన్టీఆర్( వ్యవహరించినప్పటినుంచి ఇప్పటివరకు కంటెస్టెంట్లతో దిగిన ఫోటోలను వీడియోగా చిత్రీకరించి షేర్ చేశారు. 'బిగ్ బాస్ హౌస్ లో గొడవలు ముగిసిపోతాయి. పనులు కూడా పూర్తి అవుతాయి. కానీ బిగ్ బాస్ హౌస్ లో ఏర్పడిన స్నేహం మాత్రం ఎప్పటికీ అలాగే నిలిచిపోతుంది. ప్రతి ఆటను అధిగమించే బంధానికి చీర్'స్ అంటూ షేర్ చేసిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో పాటు బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 కమింగ సూన్ అంటూ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానుందని తెలుస్తోంది. అలాగే ఈసారి పాల్గొనే కంటెస్టెంట్ల ఎంపిక ప్రక్రియ కూడా పూర్తి కావొచ్చిందని సమాచారం. మరో వైపు ఈ సీజన్ లో పాల్గొనబోయే కంటెస్టెంట్లు వీళ్లే అంటూ ప్రతి రోజు ఒక లిస్ట్ సో షల్ మీడి



యాలో చక్కర్లు కొడుతోంది.కాగా ఈసారి బిగ్ బాస్ హౌస్ లోకి ఇద్దరు టాలీవుడ్ హీరోలు ఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. వారు మరెవరో కాదు రాజ్ తరుణ్, సుమంత్ అశ్విన్. గతంలో యూత్ ఫుల్ అండ్ రొమాం టిక్ సినిమాలు తీసి క్రేజీ హీరోలుగా గుర్తింపు తెచ్చుకున్నారీ ఇద్దరు నటులు. అయితే ఇటీవల వరుస పరాజయాలతో సతమతమవుతున్నారు. రాజ్ తరుణ్ సినిమాల్లో నటిస్తున్నప్పటికీ సక్సెస్ పడడం లేదు. మరోవైపు సుమంత్ అశ్విన్ సిల్వర్ స్క్రీన్ పై కనిపించి చాలా రోజులు అవుతోంది.వీరితో పాటు ఇటీవల వరుస వివాదాలతో వార్తల్లో నిలుస్తోన్న కల్పిక గణేష్ కూడా బిగ్ బాస్ హౌస్ లోకి ఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అయితే ఫైనల్ గా ఈ కార్యక్రమంలో ఎవరు పాల్గొనబోతున్నారు అనేది తెలియాలి అంటే సీజన్ ప్రారంభం అయ్యేవరకు ఎదురుచూడాల్సిందే.

## కాంతార 3లో జూనియర్ ఎన్టీఆర్

హెూంబలే ఫిల్మ్ బ్యానర్‌పై రూపొందిన కాంతార చిత్రం ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ మూవీ సాధించిన విజయంతో ఇప్పుడు కాంతార ప్రీక్వెల్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. రిషబ్ శెట్టి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రీక్వెల్ షూటింగ్ ఇప్పటికే పూర్తి కాగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అక్టోబర్ 2న సినిమా రిలీజ్ కానుంది. ఈ సమయంలో 'కాంతార 3'కి సంబంధించిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈసారి కథని మరో లెవెల్‌కు తీసుకు వెళ్లాలనుకుంటున్న రిషబ్ శెట్టి, విభిన్నమైన కథాంశాన్నిఎంచుకున్నట్టు సమాచారం. అంతేకాకుండా ప్రాజెక్ట్‌లోకి తెలుగు స్టార్ హీరోని కూడా తీసుకోవాలని అనుకుంటున్నాడట.ఇప్పటికే హెూంబలే ఫిల్మ్ పాన్ ఇండియా లెవెల్‌కి తమ సినిమాలను తీసుకెళ్లడంలో బిజీగా ఉండగా, 'కాంతార 3'లో



ప్రత్యేకమైన కాంబోని సెట్ చేస్తుందనే టాక్ వినిపిస్తుంది. ఈ క్రమంలో కాంతార3లో ఎన్టీఆర్‌ని ఓ కామియో పాత్రకి తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారట. ఇదే నిజమైతే మాత్రం ఫ్యాన్స్ కి పూనకాలు గ్యారెంటీ. అంతేకాదు ఇండియన్ సినిమా స్థాయిలో ఓ బ్లాక్‌బస్టర్ అప్‌డేట్ అవుతుందని అభిప్రాయపడుతున్నారు. రిషబ్ శెట్టి కథలకు, ఎన్టీఆర్ యాక్షన్, ప్రెజెన్స్‌కు క్రేజీ ఫాలోయింగ్ ఉన్నందున ఈ చిత్రంపై అంచ నాలు భారీగా పెరుగుతాయి. ఇప్పటికే హెూంబలే ఫిల్మ్ ఎన్టీఆ ర్‌తో చర్చలు జరిపినట్లు తెలుస్తోం ది. స్క్రిప్ట్ స్టేజిలోనే ఎన్టీఆర్ పేరు ఫిక్స్ అయిందని, రిషబ్ శెట్టి కూడా తన కథకు ఎన్టీఆర్ అయితే బెస్ట్ అని భావించినట్టు సమాచా రం. అతి త్వరలోనే ఈ విషయాన్ని అధికారికంగా కూడా ప్రకటిస్తారని అంటున్నారు. ఆ మధ్య ఎన్టీఆర్, కర్ణాటక వెళ్లినప్పుడు రిషబ్ శెట్టి, ప్రశాంత్ నీల్‌లతో ఎక్కువ సేపు గడిపాడు.ఏకంగా రిషబ్ శెట్టి ఇంటికి వెళ్లి, వారి ఆతిథ్యం స్వీకరించాడు.. ఆ సమయంలో ఎన్టీఆర్‌కి 'కాంతార 3' కథ వినిపించాడని, అందులో 15 నిమిషాల పాటు కనిపించే కీ రోల్ చేసేందుకు ఒప్పించాడని ఇండస్ట్రీ టాక్.

## ఈ సినిమాను పవన్ చూడాలి


నాలుగేళ్ల క్రితం ఈ సినిమాను మొదలుపెట్టి, ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి, పట్టుదలతో మేకర్స్ మనముందుకు తెచ్చారు. నరసింహ స్వామి కటాక్షం వల్లే ఇది సాధ్యమైంది. దేశవ్యాప్తంగా ప్రజలు ఈ సినిమాకు జేజేలు పలుకుతున్నారు. ఎప్పుడూ థియేటర్లకు రాని ప్రేక్షకులు సైతం ఈ సినిమాను వీక్షిస్తున్నారు. హైదరాబాద్ ఏఎంబీలో 200మంది స్వాములు ఈ సినిమా చూడటం ఆనందాన్నిచ్చింది. మా కుటుంబంలో సనాతనధర్మం గురించి పవన్‌కల్యాణ్‌కి తెలిసినంతగా ఎవరికీ తెలీదు. ఈ సినిమా చూసి, దీని గురించి ఆయన మాట్లాడాలని ఆశిస్తున్నా.' అని నిర్మాత అల్లు అరవింద్ అన్నారు. అశ్విన్‌కుమార్ దర్శకత్వంలో క్లీమ్ ప్రొడక్షన్స్, హెూంబాలే ఫిల్మ్స్ పతాకాలపై శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్, చైతన్య దేశాయ్ నిర్మించిన ప్రతిష్టాత్మక వెంచర్ 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'శ్రీమహావిష్ణువు దశావతారాలకు చెందిన శ్రీమద్‌భాగవతం ఈ యానిమేటెడ్ ఫ్రాంచైజీ ద్వారా దృశ్యమానం కానున్నది. ఇందులో తొలి భాగంగా గత నెల




25న విడుదలైన 'మహావతార్ నరసింహ' ప్రపంచవ్యాప్తంగా అఖండ విజయాన్ని అందుకున్నది. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సక్సెస్‌మీట్‌లో.. తెలుగులో ఈ సినిమాను విడుదల చేసిన అల్లు అరవింద్ మాట్లాడారు. దీన్ని సినిమాగా కాకుండా, ఓ మహాదర్శనంగా ప్రేక్షకులు భావిస్తున్నారని, ఈ ప్రశంసలన్నీ నరసింహస్వామికే చెందుతాయని, మాతో పాటు అందరికీ డివైన్ ఫీలింగ్ కలిగించిన సినిమా ఇదని, ఈ సినిమాను తెలుగులో విడుదల చేసిన గీతా ఆర్ట్స్ వారికి కృతజ్ఞతలని దర్శకుడు అశ్విన్‌కుమార్ అన్నారు. ఇంకా నిర్మాత శిల్పా ధావన్, తనికెళ్ల భరణి, రచయిత జొన్నవిత్తుల కూడా మాట్లాడారు.

## హైప్ పెంచేస్తున్న సుధీర్ బాబు జటాధర టీజర్ అప్‌డేట్ లుక్

టాలీవుడ్ యాక్టర్ సుధీర్ బాబ నటిస్తోన్న చిత్రం జటాధర . వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న తెలుగు, హిందీ బైలింగ్వల్ ప్రాజెక్ట్‌గా వస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ మూవీ టీజర్‌ను ఆగస్టు 8న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు కొత్త లుక్ షేర్ చేశారు.ఓ వైపు శివుడు మరో వైపు చేతిలో త్రిశూలాన్ని పట్టుకున్న సుధీంబాబు, ఇంకోవైపు ఉగ్రరూపంలో కనిపిస్తున్న సోనాక్షి సిన్హా లుక్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని శివన్ నారంగ్, ప్రేర్నా




అరోరా, నిఖిల్ నందా, ఉజ్వల్ ఆనంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.పాపులర్ జీ స్టూడియోస్ భాగస్వామ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో యాక్షన్‌తో కూడిన ఉత్కంఠభరితమైన సన్నివేశాలు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతున్న టీజర్ అప్‌డేట్ లుక్ హింట్ ఇచ్చేస్తుంది.. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలు కానుంది.సుధీర్ బాబు నటించిన హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఇంప్రెస్ చేయలేకపోయాయి. దీంతో తన ఆశలన్నీ జటాధరపైనే పెట్టుకున్నాడు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com